ప్రభాత సూర్య
PRABHATA SURYA
తెలుగు దిన పత్రిక
www.suryaa.news
వేల రూ.5/ - పేజీలు : 8 శుక్రవారం 11 జూలై 2025 సంపుటి: 01, సంచిక : 64
PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

### ఈ టైంలో సవరణ ఎందుకు..

**న్యూఢిల్లీ:** బీహార్‌లో చేపడుతున్న ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై ఇవాళ సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. ఎన్నికల సంఘాన్ని అత్యున్నత న్యాయస్థానం కఠినంగా ప్రశ్నించింది. ఈ టైంలో ఓటర్లకు చెందిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ చేయాల్సిన అవసరం ఏమి వచ్చిందని అడిగింది. అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఓటర్ల జాబితా సవరణ అవసరం ఏంటని కోర్టు ప్రశ్నించింది. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ చట్టబద్ధంగా జరుగుతున్న విషయాన్ని అంగీకరిస్తున్నామని, కానీ ఎన్నికలకు ముందే ఎందుకు ఈ ప్రక్రియను చేపడుతున్నారని ఎన్నికల సంఘాన్ని జస్టిస్ సుధాన్షు దులియా ప్రశ్నించారు. మీరు చేపట్టే ప్రక్రియతో సమస్య లేదని, కేవలం ఈ సమయంలో ఎందుకు చేస్తున్నారన్నదే సమస్య అని కోర్టు పేర్కొన్నది. ఓటర్ల జాబితా నుంచి పేర్లు కోల్పోయిన వారికి.. తమ పేర్లను జోడించేందుకు సమయం ఉండదని కోర్టు తెలిపింది.

విలేకరులు కావలెను
సీనియర్ జర్నలిస్టుల సారధ్యంలో వస్తోన్న జాతీయ తెలుగు దినపత్రిక 'సూర్య' కి నిబద్ధత కలిగిన యువ, నవతరం కలం యోధులు కావాలి.
96667 32777
ప్రభాత సూర్య
www.suryaa.news

# స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42% కోటా

- పంచాయతీరాజ్ చట్ట సవరణకు త్వరలో ఆర్డినెన్స్
- సీఎం అధ్యక్షతన జరిగిన భేటీలో కేబినెట్ కీలక నిర్ణయాలు
- వివరాలు వెల్లడించిన మంత్రులు పొంగులేటి, పొన్నం, వాకిటి
- త్వరలో 22,033 ఉద్యోగాలకు నోటిఫికేషన్లు..జాబ్ కేలండర్ రెడీ
- అమిటీ, సెయింట్ మేరీస్ విద్యా సంస్థలకు వర్సిటీ హెూదా
- పెండింగ్ ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ సత్వరమే పూర్తి
- మత్స్యశాఖ బడ్జెట్ రూ.19 కోట్ల నుంచి రూ.122 కోట్లకు పెంపు




**సూర్య న్యూస్ హైదరాబాద్**

రాష్ట్రంలో నిర్వహించిన కులగణన సర్వే ఆధారంగా వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించింది. ఈ మేరకు బీసీ రిజర్వేషన్ల పెంపు కోసం పంచాయతీరాజ్ చట్టం–2018 సవరణకు త్వరలో ఆర్డినెన్స్ తీసుకురావాలని తీర్మానించింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన గురువారం సచివాలయంలో సమావేశమైన కేబినెట్.. పలు అంశాలపై చర్చించి కీలక నిర్ణయాలు తీసుకుంది. భేటీ అనంతరం రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, పశు సంవర్ధక - మిగతా2లో



## మోదీ అరుదైన ఘనత

- 17 దేశాల పార్లమెంట్లలో ప్రసంగం
- కాంగ్రెస్ ప్రధానులందరివి 17
- మోదీ అమెరికా పార్లమెంటులో రెండుసార్లు మాట్లాడారు
- విదేశీ పార్లమెంట్లలో ప్రసంగించడం ద్వారా మోదీ నాయకత్వానికి ప్రపంచస్థాయిలో గౌరవం దక్కుతోందని భాజపా ట్వీట్
- నమీబియా రాజధాని విండ్‌హెూక్‌లో స్థానిక కళాకారుల ప్రదర్శన



## భారత చిత్రపటంలో తెలంగాణను తొలగిస్తారా?

- భాజపా నేతలు క్షమాపణ చెప్పాలని కేటీఆర్ డిమాండ్
- బీజేపీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు మాధవ్ బహుమతిగా ఇచ్చిన మ్యాపులో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌ని మాత్రమే చూపించడం దారుణం
- తెలంగాణ అస్తిత్వాన్ని భౌగోళిక గుర్తింపుని గుర్తించకపోవడం బీజేపీ అధికారిక విధానమా?
- 'ఎక్స్'లో ప్రధానికి పలు ప్రశ్నల సంధింపు

# ఫీజులపై జూన్‌లోగా నిర్ణయం తీసుకోలేరా?

- ఏటా ఇదో ప్రహసనంలా మారిందంటూ హైకోర్టు వ్యాఖ్య
- ఫీజు పెంపు కోరుతూ ఇంజనీరింగ్ కాలేజీల పిటిషన్లపై విచారణ
- టీఏఎఫ్ఆర్‌సీ తీరుపై అసంతృప్తి.. నేడు మధ్యంతర ఉత్తర్వులిస్తామని వెల్లడి



**సూర్య న్యూస్ హైదరాబాద్**

ఇంజనీరింగ్ కాలేజీల్లో ఫీజుల పెంపుపై జూన్‌లోగా నిర్ణయం తీసుకోలేరా? అని తెలంగాణ అడ్మిషన్ అండ్ ఫీజు నియంత్రణ కమిటీ (టీఏఎఫ్ఆర్‌సీ)పై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఏటా ఫీజుల అంశం ఓ ప్రహసనంలా మారిందని.. కౌన్సెలింగ్ ముగిసి తరగతులు మొదలయ్యే వరకు తేల్చకుండా కమిటీ వ్యవహరిస్తోందని విమర్శించింది. సీట్లు, ఫీజులు.. ఇలా ఏదో ఒక కారణంతో ఏటా కాలేజీలు న్యాయస్థానాన్ని ఆశ్రయించడం సర్వసాధారణంగా మారిందని వ్యాఖ్యానించింది. నెలలుగా జరుగుతున్న అంశంలో లంచ్ మోషన్ రూపంలో పిటిషన్లు వేయడంపై కాలేజీల తీరును తప్పుబట్టింది. ఫీజుల - మిగతా2లో




## శాస్త్ర సాంకేతికత మండళ్లకు నిధుల కొరత

- కేరళ, యూపీ, హరియాణా, గుజరాత్‌లు తప్ప ఏ రాష్ట్రంలోనూ రూ.100 కోట్లు దాటని బడ్జెట్
- 2023–24లో తెలంగాణ రూ.8.40 కోట్లే
- ఏపీలో అయితే 2024–25 కాలంలో జీరో బడ్జెట్
- నీతి ఆయోగ్ నివేదికలో వెల్లడి




## సహజ వనరుల లైఫ్‌'లైన్'!

- ప్రపంచాన్ని నడుపుతున్న చమురు, గ్యాస్ పైప్‌లైన్స్
- అత్యంత పొడవైన ఎల్‌పీజీ పైప్‌లైన్ నిర్మిస్తున్న భారత్
- హోర్ముజ్ మార్గం బంద్‌ైనా భారత్‌కి ఇబ్బంది లేదు
- వేరే మార్గాల్లో భారత్‌కు క్రూడాయిల్

# పంచాయతీల స్థలాలు ప్రైవేట్ పరం?

- కార్బన్ హక్కుల పేరిట ఐఒఆర్‌ఏ అనే సంస్థకు 30 ఏళ్లపాటు ధారాదత్తం!
- హరిత సౌభాగ్యం ప్రాజెక్టులో పాల్గొనడానికి సర్కారు అనుమతి
- హరిత వనాల అభివృద్ధికి 12 వేల పంచాయతీలు తీర్మానం చేసి పంపాలని ఆదేశం?
- గ్రామ పంచాయతీల లెటర్ హెడ్‌లపై గ్రామ సభలు పెట్టి ఎన్‌వోసీలు ఇవ్వాలని నిర్దేశం




**సూర్య న్యూస్ హైదరాబాద్**

తెలంగాణలోని గ్రామ పంచాయతీలకు ఓవైపు ఎన్నికలు నిర్వహించకుండా తాత్సారం చేస్తూ వస్తున్న రాష్ట్ర ప్రభుత్వం తాజాగా పంచాయతీల్లోని భూములను 30 ఏళ్లపాటు ప్రైవేట్ సంస్థకు కట్టబెట్టడానికి సిద్ధమైంది. ఈ మేరకు హరిత సౌభాగ్యం (తెలంగాణ) ప్రాజెక్టులో పాల్గొనడానికి ఐఒఆర్‌ఏ ఎకొలాజికల్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు అనుమతి ఇవ్వనుంది. అందులో భాగంగా అన్ని గ్రామ పంచాయతీలు వెంటనే తీర్మానాలు చేసి పంపించాలని ఆదేశించినట్లు విశ్వసనీయ సమాచారం. పంచాయతీల పరిధిలోని స్థలాల్లో హరిత వనాలను అభివృద్ధి చేయడానికి 30 ఏళ్ల వరకు సదరు సంస్థకు గ్రామ సభ పూర్తి అంగీకారంతో అప్పగిస్తున్నట్లు నిరభ్యంతర పత్రాన్ని సమర్పించడానికి - మిగతా2లో



## బీసీ రిజర్వేషన్లపై మంత్రిమండలి నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం

- పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్
- సంబరాలు నిర్వహించాలి: పీసీసీ
- బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లతో ఎన్నికలు నిర్వహించాలి
- '2018 చట్టాన్ని సవరించి బీసీ రిజర్వేషన్లు అమలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించడం సామాజిక విప్లవానికి నాంది.

## 17కు పెరిగిన మృతుల సంఖ్య

- ఇంకా ఆచూకీలేకుండా పోయిన నలుగురి కోసం గజ ఈతగాళ్ల బృందాలు గాలింపు
- ఆనంద్, వడోదర జిల్లాలను కలిపే 40 ఏళ్లనాటి ఏకైక గంభీర్ వంతెన కుప్పకూలడంతో రెండు జిల్లాల మధ్య రాకపోకలు పూర్తిగా తెగిపోయాయి

ప్రభాత సూర్య
తెలుగు జాతీయ దిన పత్రిక



# స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42% కోటా

-మొదటిపేజీ తరువాయి

శాఖ మంత్రి వాకిటి శ్రీహరి విలేకరులకు వివరాలు వెల్లడించారు. రాహుల్ గాంధీ ఇచ్చిన హామీతో పాటు కామారెడ్డి సభలో ప్రకటించిన బీసీ డిక్లరేషన్ ప్రకారం రాష్ట్రంలో కుల గణన నిర్వహించడాన్ని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లును శాసనసభలో ఆమోదించి, గవర్నర్ ద్వారా కేంద్ర ప్రభుత్వానికి పంపించిన విషయం గుర్తు చేశారు. సీఎం, బీసీ సంక్షేమ శాఖ మంత్రి, ఇతర మంత్రులు ఢిల్లీ వెళ్లిన ప్రతిసారీ పలువురు కేంద్రమంత్రులు, సంబంధిత అధికారులతో దీనిపై అనేకసార్లు చర్చించినా కొర్రీలు వేస్తూ కాలయాపన చేశారని విమర్శించారు. ఈ నేపథ్యంలో మంత్రివర్గ భేటీకి అడ్వొకేట్ జనరల్‌ను కూడా ఆహ్వానించి ఆయన సలహాలు తీసుకుని, న్యాయపరమైన చిక్కులు రాకుండా బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించే అంశంపై చర్చించి నిర్ణయం తీసుకున్నామని తెలిపారు.

ఎన్నికలకు ఇబ్బందులు ఎదురవకుండా రాజకీయ పార్టీలు కూడా చిత్తశుద్ధితో సహకరించాలని మంత్రి పొన్నం విజ్ఞప్తి చేశారు. ఈడబ్ల్యూఎస్ కోటాతో కలిపి ఇప్పటికే రాష్ట్రంలో 62 శాతం రిజర్వేషన్లు అమలు అవుతున్నాయని, రిజర్వేషన్లపై 50 శాతం క్యాప్ నిబంధన దేశంలో ఎప్పుడో పోయిందని అన్నారు.

**కేబినెట్ నిర్ణయాలు 96% అమలు**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక దీనికి ముందు వరకు జరిగిన 18 మంత్రివర్గ సమావేశాల్లో 327 అంశాలపై చర్చించి 321 అంశాలపై నిర్ణయాలు తీసుకున్నామని మంత్రి పొంగులేటి వెల్లడించారు. తాజాగా జరిగిన 19వ సమావేశంలో ఆ నిర్ణయాల అమలులో పురోగతిపై విస్తృతంగా చర్చించామని, 96 శాతం అంశాలకు సంబంధించి జీవోలు జారీ చేసి అమలు దశకు తీసుకెళ్లినట్టు తేలిందని చెప్పారు. కాగా ప్రతి రెండు వారాలకు ఒకసారి కేబినెట్ సమావేశం నిర్వహించాలన్న ప్రభుత్వ ఆలోచన మేరకు మళ్లీ ఈ నెల 25న మంత్రివర్గ భేటీ జరపాలని నిర్ణయించినట్లు తెలిపారు. ప్రతి 3 నెలలకోసారి ఆ కాల వ్యవధిలో జరిగే ఆరు కేబినెట్ సమావేశాల్లో తీసుకున్న నిర్ణయాల అమలు తీరును సమీక్షించాలని కూడా నిర్ణయించామని చెప్పారు. ప్రభుత్వ నిర్ణయాలు ప్రజలకు చేరవేసే వ్యవస్థ పనితీరును మళ్లీ కేబినెట్‌లోనే ఇలా సమీక్షించడం దేశంలోనే తొలిసారి అని అన్నారు.

ఈ వర్సిటీల్లో రాష్ట్ర విద్యార్థులకు 50% సీట్లు

రాష్ట్రంలోని అమిటీ, సెయింట్ మేరీస్ రిహాబిలిటేషన్ విద్యా సంస్థలకు వర్సిటీలుగా గుర్తింపు కల్పించాలని కేబినెట్ నిర్ణయించినట్టు పొంగులేటి తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా 15 ఉత్తమ వర్సిటీల్లో అమిటీ 11/12వ స్థానంలో ఉందన్నారు.

సెయింట్ మేరీస్ రిహాబిలిటేషన్ యూనివర్సిటీ సైతం అన్ని రంగాల్లో నైపుణ్యాభివృద్ధికి శిక్షణ ఇవ్వనుందని చెప్పారు. సీఎం, డిప్యూటీ సీఎం, సీఎస్ చొరవతో ఈ వర్సిటీల్లో రాష్ట్ర విద్యార్థులకు 50 శాతం సీట్లు




కేటాయించడానికి ఆ సంస్థల యాజమాన్యాలు అంగీకరించాయని తెలిపారు.

**మార్చిలోగా మొత్తం లక్ష ఉద్యోగాల భర్తీ**

ఈ ఏడాదిన్నర వ్యవధిలో రాష్ట్ర ప్రభుత్వం 60 వేల ఉద్యోగాలను భర్తీ చేసిందని, వీటితో పాటు మరో 17,084 ఉద్యోగాల నియామక ప్రక్రియ వివిధ దశల్లో ఉందని పొన్నం చెప్పారు. ఇక కొత్తగా 22,033 ఉద్యోగాలకు త్వరలో నోటిఫికేషన్లు ఇవ్వాలని మంత్రివర్గం నిర్ణయం తీసుకుందని, ఈ మేరకు జాబ్ కేలెండర్ సిద్ధంగా ఉందని మంత్రి వెల్లడించారు. వచ్చే మార్చిలోగా మొత్తం లక్ష ఉద్యోగాలను భర్తీ చేయాలని మంత్రివర్గంలో నిర్ణయించామన్నారు. ఎస్సీల వర్గీకరణ సమస్యతో నోటిఫికేషన్ల జారీలో కొంత జాప్యం జరిగిందని ఆయన వివరించారు.

రాష్ట్రంలోని పెండింగ్ సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన మిగులు భూసేకరణను సత్వరం పూర్తి చేయాలని మంత్రివర్గం నిర్ణయించింది. అనంతరం ఆ ప్రాజెక్టుల పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేసి రైతాంగానికి నీళ్లు ఇవ్వాలని నిర్ణయించినట్టు పొంగులేటి వెల్లడించారు. గ్రామ పంచాయతీ సర్పంచ్, ఎంపీటీసీలకు మండలం యూనిట్‌గా, ఎంపీపీ, జెడ్పీటీసీలకు జిల్లా యూనిట్‌గా, జెడ్పీ చైర్మన్లకు రాష్ట్రం యూనిట్‌గా పరిగణించి బీసీ రిజర్వేషన్లు కల్పిస్తారు. సంగారెడ్డి జిల్లాలో ఇటీవల కొత్తగా ఏర్పడిన జిన్నారం, ఇంద్రేశం మున్సిపాలిటీల పరిధిలో చేర్చే 18 గ్రామ పంచాయతీలను డీ లిస్టింగ్ చేసేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది.

**4 చోట్ల అత్యాధునిక గోశాలలు**

రాష్ట్రంలో అధునాతనంగా గోశాలల ఏర్పాటు, నిర్వహణపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నేతృత్వంలో ముగ్గురు అధికారులతో కమిటీ ఏర్పాటు చేయాలని కేబినెట్ నిర్ణయించింది. ఈ కమిటీ వచ్చే కేబినెట్ సమావేశంలోపు తమ నివేదికను అందించాలని గడువు నిర్ణయించింది. సీఎం ఆదేశాల మేరకు పశు సంవర్థక శాఖ రూపొందించిన పవర్ పాయింట్ ప్రజంటేషన్‌ను, కొత్తగా నిర్మించే గోశాల డిజైన్లను మంత్రివర్గ భేటీలో ప్రదర్శించారు. రాష్ట్రంలో 306 గోశాలలున్నాయి. కగా హైదరాబాద్‌లో ఎన్కేపల్లి, వెటర్నరీ యూనివర్సిటీ, వేములవాడ, యాదగిరిగుట్టలో అత్యాధునికంగా గోశాలలు నిర్మించాలని నిర్ణయించారు. వీటితో పాటు రాష్ట్రంలో ఉన్న గోశాలల రిజిస్ట్రేషన్లు, వాటి నిర్వహణపై సమగ్ర విధాన పత్రం రూపొందించాలని మంత్రివర్గం నిర్ణయించింది. మత్స్యకార సొసైటీలకు పర్సన్ ఇన్‌చార్జిలను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. చెరువులు, కుంటల్లో 80%–%110 మి.మీ. సైజు గల 82 కోట్ల చేప పిల్లలను విడుదల చేయనున్నారు. దీనికి సంబంధించిన బడ్జెట్‌ను రూ.19 కోట్ల నుంచి రూ.122 కోట్లకు పెంచాలని మంత్రివర్గం నిర్ణయించిందని మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు.

ఉద్యోగుల్లో జవాబుదారీతనం పెంపునకు సంస్కరణలు ? వివిధ ప్రభుత్వ విభాగాల్లో పని చేస్తున్న ఔట్ సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగుల పనితీరును సమీక్షించేందుకు వీలుగా వారి ఆధార్, పూర్తి వివరాలు సేకరించాలని ఆర్థిక శాఖను మంత్రివర్గం ఆదేశించింది. ప్రభుత్వ ఉద్యోగుల హాజరుతో పాటు విధి నిర్వహణలో జవాబుదారీతనం పెంచేందుకు అవసరమైన సంస్కరణలు తీసుకురావాలని అధికారులను సీఎం ఆదేశించారు. ఇప్పటికే ఉద్యోగులకు సంబంధించి నియమించిన అధికారుల కమిటీకి ఈ బాధ్యత అప్పగించాలని నిర్ణయించారు. రెండు నెలల్లో పూర్తిస్థాయి నివేదికను సమర్పించాలని కమిటీని ఆదేశించింది.

# ఫీజు'లపై జూన్‌లోగా నిర్ణయం తీసుకోలేరా?

-మొదటిపేజీ తరువాయి

పెంపుపై శుక్రవారం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేస్తామని చెప్పింది. ఫీజుల పెంపునకు ప్రభుత్వం నిరాకరించడాన్ని సవాల్ చేస్తూ పలు ఇంజనీరింగ్ కాలేజీలు హైకోర్టులో లంచ్ మోషన్ రూపంలో పిటిషన్లు దాఖలు చేశాయి. ఈ పిటిషన్లపై జస్టిస్ కె.లక్ష్మణ్ గురువారం విచారణ చేపట్టారు. కాలేజీల తరఫున సీనియర్ న్యాయవాది అవినాశ్ దేశాయ్ వాదనలు వినిపిస్తూ 2024 డిసెంబర్‌లోనే ఇంజనీరింగ్ కళాశాలలు ప్రతిపాదనలు సమర్పించాయన్నారు. మార్చిలో భేటీ అయిన కమిటీ ఆ ప్రతిపాదనలకు అంగీకరించిందని చెప్పారు. దీనికి రిజిస్టర్‌లో నమోదు చేసిన వివరాలే సాక్ష్యమన్నారు. దీంతో రిజిస్టర్‌ను వెంటనే కోర్టు ముందు ఉంచాలని అధికారులను న్యాయమూర్తి ఆదేశించారు. అనంతరం టీఏఎఫ్ఆర్సీ తరఫు సీనియర్ న్యాయవాది శ్రీరఘురాం వాదనలు వినిపిస్తూ కాలేజీలు లాభాపేక్షతో పనిచేయరాదంటూ సుప్రీంకోర్టు గతంలో చెప్పిన విషయాన్ని ప్రస్తావించారు. కాలేజీల ప్రతిపాదనలపై నిర్ణయం తీసుకోవడానికి సమయంపట్టే అవకాశం ఉన్నందున బ్లాక్ పీరియడ్ (2022%–%23 నుంచి 2024%–%25)లోని ఫీజులనే 2025%–%26కు కమిటీ సిఫార్సు చేసిందన్నారు. మధ్యంతర ఉత్తర్వుల్లో పెంపునకు అనుమతిస్తే తీర్పు విరుద్ధంగా వచ్చినా తిరిగి విద్యార్థులకు చెల్లించబోరని పేర్కొన్నారు.

**70 శాతం పెంపు కోరుతున్నారు..**

ప్రభుత్వం తరఫున స్పెషల్ జీపీ రాహుల్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ కమిటీ ప్రతిపాదనలను ఆమోదించడం మాత్రమే సర్కార్ బాధ్యతన్నారు. కొన్ని కాలేజీలు 70 శాతం వరకు పెంపును కోరుతున్నాయని.. ఆ మేరకు పెంపునకు అనుమతిస్తే విద్యార్థులపై భారీగా భారం పడుతుందని నివేదించారు. దీనివల్ల లక్షన్నర మంది విద్యార్థులు ప్రభావితం అవుతారన్నారు. వాదనలు విన్న న్యాయమూర్తి మూడేళ్లకోసారి ఫీజుల పెంపుపై నిర్ణయం తీసుకోవాల్సి ఉండగా ఆ మేరకు చర్యలు తీసుకోకపోవడంపై అసహనం వ్యక్తం చేశారు. డిసెంబర్‌లో ప్రతిపాదనలు పంపిస్తే జూన్ వరకు ఏం చేశారని టీఏఎఫ్ఆర్సీని ప్రశ్నించారు. మార్చిలో నోటిఫై చేసినప్పుడు కాలేజీలైనా తెలుసుకోవాలని కదా అని వ్యాఖ్యానించారు. కౌన్సెలింగ్, అడ్మిషన్ల సమయం దాకా కాలయాపన చేయడాన్ని తప్పుబట్టింది. హైకోర్టు మాజీ న్యాయమూర్తి నేతృత్వంలోని కమిటీ ఉన్నా ప్రతిపాదనలపై ఆలస్యం ఎందుకు జరుగుతోందని ప్రశ్నించింది. శుక్రవారం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేస్తామని స్పష్టం చేసింది. కాగా, కేశవ్ మెమోరియల్ పిటిషన్‌ను మరో న్యాయమూర్తి ముందు ఉంచాలని రిజిస్ట్రీని న్యాయమూర్తి ఆదేశించారు.

**సీబీఐటీకి గ్రీన్‌సిగ్నల్..**

ఫీజుల పెంపునకు టీఏఎఫ్ఆర్సీ నిరాకరించడాన్ని సవాల్ చేస్తూ సీబీఐటీ దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ బి. విజయ్‌సేన్‌రెడ్డి విచారణ చేపట్టారు. వాదనలు విన్న న్యాయమూర్తి ఫీజు పెంపునకు అనుమతించారు. బీఈ, బీటెక్‌కు రూ. 2,23,000, ఎంటెక్‌కు రూ. 1,51,600, ఎంబీఏ, ఎంసీఏకు రూ. 1,40,000 పెంచాలని.. ఈ మేరకు టీజీఈఏపీసీఈటీ అడ్మిషన్లలో మార్పు చేయాలని కన్వీనర్‌ను ఆదేశించారు. 2025%–26, 2027–%28 బ్లాక్ పీరియడ్‌కు ఈ ఫీజులు వర్తిస్తాయని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేస్తూ తదుపరి విచారణను ఈ నెల 30కి వాయిదా వేశారు.

# 44కు చేరిన కల్తీ కల్లు బాధితులు

హైదరాబాద్/ లక్డీకాపూల్

హైదరాబాద్‌లోని కూకట్‌పల్లిలో కల్తీ కల్లు ఘటనలో బాధితుల సంఖ్య 44కు పెరిగింది. కల్తీ కల్లు తాగి ఇప్పటికే ఆరుగురు మరణించిన విషయం తెలిసిందే. నిమ్స్‌లో చికిత్స పొందుతున్న బాధితులను ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ గురువారం పరామర్శించారు. బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని నిమ్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ నగరి బీరప్పను ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర మీడియాతో మాట్లాడుతూ.. నిమ్స్‌లో 31 మంది చికిత్స పొందుతున్నారని, వీరిలో 27 మంది కోలుకున్నట్లు తెలిపారు. వీరిని శుక్రవారం నుంచి దశలవారీగా డిశ్చార్జి చేస్తారని వెల్లడించారు. నాలుగైదు రోజుల్లో అందరూ ఆస్పత్రి నుంచి డిశ్చార్జి అయ్యే అవకాశం ఉందని చెప్పారు. నలుగురు బాధితులకు డయాలసిస్ కొనసాగుతోందని తెలిపారు. గాంధీ ఆస్పత్రిలో ఆరుగురు బాధితులు చికిత్స పొందుతున్నారని, మరో ఏడుగురు ప్రైవేట్ ఆస్పత్రుల్లో చేరినట్లు వివరించారు. ఈ ఘటనపై పూర్తిస్థాయిలో దర్యాప్తు చేస్తున్నామని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. మంత్రి వెంట నిమ్స్ డైరెక్టర్ బీరప్ప, మెడికల్ సూపరింటెండెంట్ డా.నిమ్మ సత్యనారాయణ, ఏఎంఎస్ డా.చరణ్‌రాజ్ తదితరులు ఉన్నారు.

**నెఫ్రోటాక్సిక్స్ వల్లే..**

కల్లులో నెఫ్రోటాక్సిక్స్ (కొన్ని ఔషధాలు, ఇతర కెమికల్స్ కలి సి కిడ్నీలపై చెడు ప్రభావం చూపటం) కలవటం వల్లనే అది తాగినవారు తీవ్ర అస్వస్థతకు గురయ్యారని వైద్యులు తెలిపారు. బాధితుల రక్తంలో సీరం క్రియాటినైన్ భారీగా పెరగడంలో వారి కిడ్నీల పనితీరుపై ప్రభావం పడిందని నిమ్స్ వైద్యు లు వెల్లడించారు. సాధారణంగా కల్లులో మత్తు కోసం డైజోఫాం, క్లోరోహైడ్రేట్, తీపి కోసం శాక్రిన్, నురగ కోసం అమ్మోనియం లాంటివి కలుపుతుంటారు. ఈ కల్లులో నెఫ్రోటాక్సిక్స్ కలవటం వల్లే ఎక్కువ మంది తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. కొందరు మరణించారు. కండరాలపై శ్రమ పెరిగినప్పుడు శరీరంలో ఉత్పత్తి అయ్యే క్రియాటినైన్‌ను మూత్రపిండాలు రక్తం నుంచి శుద్ధి చేసి బయటకు పంపిస్తాయి. కానీ, ఈ క్రియాటినైన్ అసాధారణంగా పెరిగిపోయినప్పుడు కిడ్నీలే దెబ్బతింటాయి. అప్పుడు ఈ వ్యర్థ పదార్థం గుండె, మెదడుతోపాటు ఇతర అవయవాలపై ప్రభావం చూపుతుందని నిమ్స్ అసిస్టెంట్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ చరణ్‌రాజ్ వివరించారు. అలాంటి సమయంలో వెంటనే డయాలసిస్ చేయకపోతే వ్యక్తి మరణించే ప్రమాదం ఉంటుందని తెలిపారు. కల్తీ కల్లు సేవించి ఆరుగురు మృతి చెందిన ఘటనపై తెలంగాణ మానవ హక్కుల కమిషన్ ఆగ్రహం వ్యక్తం చేసింది. దీనిపై 20వ తేదీలోగా సమగ్ర నివేదిక ఇవ్వాలని ప్రొహిబిషన్, ఎక్సైజ్ ప్రిన్సిపల్ సెక్రటరీని ఆదేశించింది. న్యాయవాది ఇమ్మనేని రామరావుతోపాటు పలువురు ఫిర్యాదు చేయటంతో ఈ ఘటనపై రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ స్పందించింది.

## బీసీ రిజర్వేషన్లపై మంత్రిమండలి నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం

హైదరాబాద్

బీసీ రిజర్వేషన్లు 42 శాతంతోనే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లేందుకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం విప్లవాత్మక అడుగు అని పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ పేర్కొన్నారు. గురువారం జరిగిన మంత్రివర్గ సమావేశంలో బీసీ రిజర్వేషన్ల అమలు కోసం ఆర్డినెన్స్ తేవడానికి నిర్ణయం తీసుకోవడాన్ని స్వాగతిస్తున్నట్లు గురువారం ఆయనొక ప్రకటనలో తెలిపారు. '2018 చట్టాన్ని సవరించి బీసీ రిజర్వేషన్లు అమలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించడం సామాజిక విప్లవానికి నాంది. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రలో జనాభా ప్రకారం రిజర్వేషన్లు పెంచాలని చేసిన డిమాండ్‌ను దేశంలో మొదటగా అమలు చేస్తున్నాం. ఇందర్నికు కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రివర్గానికి ధన్యవాదాలు. తెలంగాణ సమాజం, ప్రధానంగా బీసీలు కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలి' అని మహేశ్‌కుమార్ గౌడ్ కోరారు.

**సంబరాలు నిర్వహించాలి: పీసీసీ**

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేసేందుకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని హర్షిస్తూ జిల్లా, నియోజకవర్గ, మండల కేంద్రాల్లో సంబరాలు నిర్వహించాలని డీసీసీ అధ్యక్షులకు పీసీసీ సూచించింది. సామాజిక న్యాయం కోసం బీసీ రిజర్వేషన్లను సాధ్యం చేసిన ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ, సీఎం రేవంత్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, మంత్రివర్గానికి ధన్యవాదాలు తెలుపుతూ ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని కోరింది.

బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లతో ఎన్నికలు నిర్వహించాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని బీసీ కమిషన్ చైర్మన్ జి.నిరంజన్ స్వాగతించారు.

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు చట్టపరమైన సమస్యలు అధిగమించేందుకు ప్రభుత్వానికి అండగా ఉంటామని బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు దాసు సురేష్ తెలిపారు.

స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల ఎంపీలు అనిల్‌కుమార్‌యాదవ్, సురేష్ షెట్కార్, విప్‌లు ఆది శ్రీనివాస్, బీర్ల ఐలయ్య, ఎమ్మెల్యేలు శంకరయ్య, రాజ్‌ఠాకూర్, పీసీసీ ప్రధాన కార్యదర్శి దయాకర్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## పంచాయతీల స్థలాలు ప్రైవేట్‌పరం?




-మొదటిపేజీ తరువాయి

సర్కారు కార్యాచరణ సిద్ధం చేసింది. అయితే 30 ఏళ్లపాటు కార్బన్ హక్కులను ప్రైవేట్ సంస్థకు కట్టబెట్టడం వల్ల ఆ భూములను మరే ఇతర కార్యక్రమాలకు వినియోగించుకోవడానికి పంచాయతీలకు అధికారం లేకుండా పోతుందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ప్రస్తుతం గ్రామ పంచాయతీల పాలక మండళ్లు అధికారంలో లేని సమయంలో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం పంచాయతీలు తమ భూములపై హక్కులు కోల్పోవడమే అవుతుందన్న ఆందోళన వ్యక్తం అవుతోంది. ప్రస్తుతం పంచాయతీల్లో పాలక మండళ్లు లేని కారణంగా అధికారులే ఈ తతంగం పూర్తికానిచ్చే అవకాశం ఉన్నట్లు సమాచారం.

**అవగాహన లేకుండా తీర్మానాలెలా?**

ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఎలాంటి న్యాయ వివాదాలు లేని భూములనే ప్రైవేటు సంస్థకు అప్పగిస్తున్నట్లు పంచాయతీలు తీర్మానంలో పేర్కొనాల్సి రానుంది. కార్బన్ హక్కుల ద్వారా వచ్చే ఆదాయంలో కమ్యూనిటీ అవసరాలకు సంస్థ వినియోగించాలని పేర్కొంటున్నా గ్రామ పంచాయతీలకు దీనిపై ఎలాంటి అవగాహన లేకుండా తీర్మానాలు చేసి ఇవ్వడం వల్ల పంచాయతీలకు రాబోయే 30 ఏళ్లలో ఏవైనా అవసరం కోసం భూమి కావాలంటే లభించని పరిస్థితులు నెలకొంటాయన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఈ కార్బన్ క్రెడిట్స్‌తో వచ్చే ఆదాయంలో గ్రామ పంచాయతీలకు ఎంత చెల్లించాలి? ఎప్పుడు ఎంత వస్తుందో తెలియని పరిస్థితి ఎదురవనుంది.

**అనుమానాలెన్నో..**

రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 12 వేలకుపైగా ఉన్న గ్రామ పంచాయతీల స్థలాలను ఓ ప్రైవేట్ సంస్థకు కట్టబెట్టాలన్న నిర్ణయంలో ఆంతర్యం ఏమిటన్న సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. పంచాయతీల స్థలాల్లో ఎలాంటి మొక్కలు నాటుతారు? అవి స్థానిక పర్యావరణానికి అనుకూలంగా ఉంటాయా? ఒకే రకమైన మొక్కలు నాటడం ద్వారా జీవవైవిధ్యానికి ప్రమాదం కలిగే అవకాశాలు కూడా ఉంటాయనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

**ఒప్పంద పత్రాలు రూపొందించింది ప్రైవేటు సంస్థే..**

ఈ సంస్థకు పంచాయతీ స్థలాలపై పూర్తి అజమాయిషీని కట్టబెట్టడానికి వీలుగా సదరు సంస్థనే ఈ ఒప్పంద పత్రాలను పకడ్బందీగా రూపొందించడం గమనార్హం. ఈ తీర్మానాలకు సంబంధించి గ్రామ సభ మినిట్స్, సభకు హాజరైన సభ్యుల వివరాలు, ఫొటో/వీడియో డాక్యుమెంటేషన్ చేయడం, తీర్మానంపై సర్పంచ్, గ్రామ కార్యదర్శి, సాక్షుల సంతకాలు, వార్డు సభ్యులు, సమావేశంలో పాల్గొన్న వారి సంతకాలు, ఎన్‌వోసీపై సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి సంతకం, పంచాయతీకి ఎక్కడెక్కడ స్థలాలు ఉన్నాయి? తదితర వివరాలతో సర్వే నంబర్లు తీసుకోవాలని పత్రాల్లో పేర్కొన్నారు. అలాగే అంగీకార పత్రంలో రాష్ట్ర ఆదేశాల మేరకు కార్బన్ ఆదాయం, ప్రయోజనాల భాగస్వామ్య విధానం నుంచి ప్రయోజనం పొందే కమ్యూనిటీ హక్కు, ప్రాజెక్టులో పాల్గొనడానికి ఎలాంటి బలవంతం లేకుండా స్వచ్ఛందంగా పాల్గొంటున్నామని పేర్కొనాల్సి రానుంది. గ్రామ సభలో చర్చించడానికి తగినంత సమయం ఇచ్చారని, తాము ముందస్తు ఉచిత సమ్మతిని స్వచ్ఛందంగా ఇస్తున్నట్లు గ్రామ సభలో పాల్గొన్న వారు ఇచ్చేలా ఒప్పందాన్ని రూపొందించడం గమనార్హం.

## భారత చిత్రపటంలో తెలంగాణను తొలగిస్తారా?

హైదరాబాద్

ఏపీ మంత్రి లోకేశ్‌కు ఆంధ్రప్రదేశ్ భాజపా అధ్యక్షుడు మాధవ్ ఇచ్చిన భారత చిత్రపటంలో తెలంగాణ లేకపోవడం సరికాదని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అభ్యంతరం తెలిపారు. ఈ మేరకు ప్రధాని మోదీని ఉద్దేశించి గురువారం 'ఎక్స్'లో కేటీఆర్ పలు ప్రశ్నలు సంధించారు. "భారత చిత్రపటంలో తెలంగాణను తొలగిస్తారా? దశాబ్దాలపాటు సాంస్కృతిక గుర్తింపు కోసం, చరిత్రలో సరైన చోటు కోసం, ప్రత్యేక రాష్ట్రం కోసం ఎనలేని పోరాటాలు చేసింది తెలంగాణ గడ్డ. అయితే, మీ పార్టీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు మా సాంస్కృతిక గుర్తింపును, అస్తిత్వాన్ని ప్రశ్నార్థకం చేసేలా భారతదేశ చిత్రపటాన్ని ఉపయోగించారు. ఈ చర్య మమ్మల్ని తీవ్రంగా బాధించింది. ఇది మీ పార్టీ అధికారిక అభిప్రాయమా? లేక కేవలం ఒక పొరపాటా? ఈ విషయంపై మీరు వెంటనే స్పష్టత ఇవ్వాలి. మా చరిత్రను నిర్లక్ష్యం చేసిన భాజపా నేతలు క్షమాపణ చెప్పాలి" అని కేటీఆర్.. మోదీని ఉద్దేశించి వ్యాఖ్యలు చేశారు.

# శాస్త్ర సాంకేతికత మండళ్లకు నిధుల కొరత

న్యూఢిల్లీ

దేశంలో శాస్త్రీయ పరిశోధన, సాంకేతిక పురోగతి, ఆవిష్కరణలకు కేంద్ర బిందువుగా ఉండాల్సిన రాష్ట్రాల సైన్స్ అండ్ టెక్నాలజీ కౌన్సిల్‌లు నిధుల లేమితో కొట్టుమిట్టాడుతున్నాయని నీతి ఆయోగ్ వెల్లడించింది. వ్యవసాయం, పునరుత్పాదక శక్తి, విపత్తు నిర్వహణ, డిజిటల్ హెరిటేజ్ సెంటర్‌ల అభివృద్ధి, జీఐ మ్యాపింగ్, రిమోట్ సెన్సింగ్, ఆరోగ్య సంరక్షణ పరికరాల తయారీ వంటి రంగాల పరిశోధనలో కౌన్సిల్‌లు కీలక పాత్ర పోషించేవి. అయితే సంస్థాగత లోపాలు, మానవ వనరుల కొరతకుతోడు కేంద్రప్రభుత్వం నుంచి అందాల్సిన నిధులు బాగా తగ్గడంతో సైన్స్, టెక్నాలజీ మండళ్లు పూర్తిగా నీరుగారిపోతున్నాయని నీతి ఆయోగ్ ఆక్షేపించింది. ఈ మేరకు గురువారం ఢిల్లీలో కేంద్ర శాస్త్రసాంకేతిక శాఖ మంత్రి జితేంద్ర సింగ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో 'రాష్ట్రాల శాస్త్రసాంకేతికత మండళ్ల బలోపేతానికి మార్గసూచీ'నివేదికలో నీతి ఆయోగ్ పలు అంశాలను ప్రస్తావించింది.




**సిబ్బంది, నిధుల కరువు**

శాస్త్రీయ పరిశోధన, ఆవిష్కరణల కోసం రాష్ట్రాలు వెచ్చిస్తున్న బడ్జెట్ 2023%–%24 ఏడాదితో పోలిస్తే 2024%–%25లో సగటున 17 శాతం మేర పెరిగినట్లు కనిపిస్తున్నా వాస్తవంలో కొన్ని రాష్ట్రాలు మాత్రమే సమధిక నిధులు కేటాయించాయి. ప్రతిరాష్ట్రానికి కేంద్రం నుంచి అందాల్సిన నిధుల వాటా తెగ్గోసుకుపోతోంది. 2024%–%25లో కేరళ అత్యధికంగా రూ.173.34 కోట్లు, గుజరాత్ రూ.161 కోట్లు, హరియాణా రూ.130కోట్లు, ఉత్తర్‌ప్రదేశ్ రూ.140 కోట్లు కేటాయించారు. ఇవి మినహా మరే ఇతర రాష్ట్రం వంద కోట్లకు మించి బడ్జెట్‌ను కేటాయించకపోవడం విచారకరమని నీతి ఆయోగ్ పేర్కొంది. తెలంగాణ సర్కార్ 2023%–%24లో రూ.8.40 కోట్ల నిధులు కేటాయించింది, 2024%–%25లో రూ.19.23 కోట్లకు పెంచారు. అయితే ఇందులో రాష్ట్రానికి కేంద్ర నిధులు రూ.96 లక్షలు మాత్రమే అందాయని వివరించింది. ఆంధ్రప్రదేశ్‌లో 2023%–%24లో రూ.4.84 కోట్లు కేటాయించారు. 2024%–%25 ఏడాదిలో ఒక్క రూపాయి నిధులు పెంచలేదు.

కొన్ని రాష్ట్రాలు పాక్షిక కేంద్ర సహాయాన్ని పొందుతున్నప్పటికీ, కేంద్రం నుంచి కేటాయింపులు 2024%–%25 ఏడాదిలో రూ.50 కోట్ల కన్నా తక్కువగా ఉన్నాయని నీతి ఆయోగ్ తెలిపింది. కేంద్ర ప్రభుత్వంలోని వివిధ మంత్రిత్వ శాఖలు, విభాగాలు, ఏజెన్సీల నుండి ప్రాజెక్టు ఆధారిత నిధులను రాబట్టడంతో రాష్ట్రాల మండళ్లు పూర్తిగా వెనుకబడ్డాయని వివరించింది. కొన్ని రాష్ట్రాల కౌన్సిల్‌లు మాత్రం సైన్స్ పార్కులు, సైన్స్ సిటీలను ఏర్పాటు చేయడానికి నేషనల్ కౌన్సిల్ ఆఫ్ సైన్స్ మ్యూజియం, సాంస్కృతిక శాఖలతో ఒప్పందాలు కుదుర్చుకున్నాయి.

అనేక రాష్ట్రాలు తమ పాలక మండలి సమావేశాలను క్రమం తప్పకుండా ఏర్పాటు చేయడంలో విఫలమవుతున్నాయి. దాంతో నిర్ణయం తీసుకోవడంలో జాప్యం అవుతోంది. దీంతో కీలక కార్యక్రమాల అమలు కుంటువడుతోంది. కొన్ని మండళ్లకు కాస్తంత మెరుగ్గా నిధులు మంజూరైనప్పటికీ ఆ నిధుల సద్వినియోగం జరగట్లేదు. ఆర్థికంగా బలంగా లేకపోవడం, పరిపాలనా అడ్డంకులు, సిబ్బంది కొరత కారణంగా మండళ్లలో విస్తృతస్థాయిలో పరిశోధనలు జరగట్లేదు. దీంతో వాటి సామర్థ్యం తగ్గిపోతోందని నీతి ఆయోగ్ పేర్కొంది.

# సహజ వనరుల లైఫ్‘లైన్’!

'దేశ ప్రజలు భయపడాల్సిన అవసరం లేదు. చమురు కంపెనీల దగ్గర సరిపడా నిల్వలు ఉన్నాయి. వివిధ మార్గాల ద్వారా ఇంధన సరఫరాలు నిరంతరాయంగా అందుతున్నాయి. హోర్ముజ్ మార్గం బందైనా భారత్‌కి ఇబ్బంది లేదు. వేరే మార్గాల్లో భారత్‌కు క్రూడాయిల్ వస్తుంది' %–% ఇజ్రాయెల్%–%ఇరాన్ యుద్ధం, హోర్ముజ్ మార్గం మూసేస్తారన్న ఊహాగానాల నేపథ్యంలో కేంద్ర పెట్రోలియం, సహజ వాయువుల శాఖ మంత్రి హర్దీప్‌సింగ్ పురి ఇటీవల చెప్పిన మాటలివి.

ఆయన చెప్పింది నిజమే. ఇప్పటికే మనదేశం ప్రపంచంలోనే అతిపొడవైన ఎల్‌పీజీ పైప్‌లైన్ ప్రాజెక్టు నిర్మిస్తోంది. ఇలాంటి పైప్‌లైన్లే ప్రపంచ దేశాలకు చమురు, సహజ వాయువుల వంటి ఇంధనాలు అందిస్తున్న ప్రాణవాయువులు. ఈ పైప్‌లైన్లు ప్రపంచ దేశాలను చుడుతూ భారీగా విస్తరిస్తున్నాయి.

ప్రపంచవ్యాప్తంగా ఎన్ని కిలోమీటర్ల పొడవుతో గ్యాస్ పైప్‌లైన్ అందుబాటులో ఉందో తెలుసా? 14.2 లక్షల కిలోమీటర్లు.

అంటే భూమిని 35సార్లు చుట్టొచ్చన్న మాట. లిక్విఫైడ్ నేచురల్ గ్యాస్ (ఎల్ఎన్ జీ) పైప్‌లైన్ల సామర్థ్యం 5 బిలియన్ (500 కోట్ల) టన్నులు. అలాగే చమురును సరఫరా చేసే పైప్‌లైన్ల పొడవు 5,04,000 కిలోమీటర్లు.

చమురు, సహజ వాయువు.. ప్రపంచాన్ని నడిపిస్తున్న సహజ ఇంధన వనరులు ఇవి. ఆర్థిక వ్యవస్థ రథచక్రాలివి. ఇంధన భద్రత, ఆర్థిక స్థిరత్వం, సమర్థవంతమైన వనరుల పంపిణీకి చమురు, సహజ వాయువు పైప్‌లైన్లు కీలకమైనవి. 'అన్నింటా మనం' అన్నట్టు చమురు, సహజ వాయువు రంగంలో భారత్ సైతం తనదైన ముద్రవేస్తోంది. ప్రపంచంలో అతిపొడవైన లిక్విఫైడ్ పెట్రోలియం గ్యాస్ (ఎల్‌పీజీ) పైప్‌లైన్ ప్రాజెక్టుకు మన దేశం శ్రీకారం చుట్టింది.

**టాప్-5లో గెయిల్**

గ్యాస్ సరఫరా కోసం చైనాలో 21.9 బిలియన్ డాలర్ల అంచనా వ్యయంతో 17,800 కిలోమీటర్లు, భారత్‌లో 20.7 బిలియన్ డాలర్ల అంచనా వ్యయంతో 14,300 కిలోమీటర్ల పైప్‌లైన్ నిర్మాణం జరుగుతోంది. ప్రపంచంలో ఇతర అన్ని దేశాల్లో అభివృద్ధి దశలో ఉన్న మొత్తం పైప్‌లైన్ కంటే ఈ రెండు దేశాలు నిర్మిస్తున్నవే అధికం కావడం విశేషం. గ్యాస్ పైప్‌లైన్లను అభివృద్ధి చేస్తున్న టాప్%–%5 మాతృ సంస్థలు ప్రభుత్వ రంగానికి చెందినవి కావడం విశేషం.

రష్యాలో గ్యాస్‌ప్రామ్, చైనా%–%పైప్‌చైనా, భారత్%–%గెయిల్, నైజీరియా%–%ఎన్ ఎన్ పీసీ, ఇరాన్ లో చమురు మంత్రిత్వ శాఖ వీటిలో ఉన్నాయి. నిర్మాణంలో ఉన్న అత్యంత పొడవైన గ్యాస్ పైప్‌లైన్ ప్రాజెక్టులు 2,775 కిలోమీటర్ల ఇరాన్%–%పాకిస్తాన్ పైప్‌లైన్, అలాగే భారత్‌లో 2,655 కిలోమీటర్ల జగదీష్‌పూర్%–%హల్దియా%–%బొకారో%–%ధమ్రా సహజ వాయువు పైప్‌లైన్. నిర్మాణంలో ఉన్న అతి పొడవైన చమురు పైప్‌లైన్ ప్రాజెక్టుల్లో ఆఫ్రికాలోని చైనా నేషనల్ పెట్రోలియం కార్పొరేషన్ యాజమాన్యంలోని 1,950 కిలోమీటర్ల నైజర్%–%బెనిన్ ఆయిల్ పైప్‌లైన్, భారత్‌లో నుమాలిఘర్ రిఫైనరీ లిమిటెడ్‌కు చెందిన 1.635 కిలోమీటర్ల పారాదీప్ నుమాలిఘర్ క్రూడ్ పైప్‌లైన్ (పీఎన్ సీపీఎల్) టాప్%–%2లో నిలిచాయి.

**అగ్రదేశాల సరసన మనమూ..**

అమెరికాకు చెందిన ప్రముఖ ఇంధన రంగ విశ్లేషణ సంస్థ 'గ్లోబల్ ఎనర్జీ మానిటర్' గణాంకాల ప్రకారం అంతర్జాతీయంగా 59,100 కిలోమీటర్ల గ్యాస్ సరఫరా పైప్‌లైన్స్ నిర్మాణంలో ఉన్నాయి. మరో 1,51,300 కిలోమీటర్ల పైప్‌లైన్ ప్రాజెక్టులు ప్రతిపాదన దశలో ఉన్నాయి. వీటన్నింటి అంచనా వ్యయం 533.6 బిలియన్ డాలర్లు. అభివృద్ధి చేస్తున్న పైప్‌లైన్ల పరంగా చైనా, రష్యా, భారత్, ఆస్ట్రేలియా, యూఎస్ ముందున్నాయి. చమురు సరఫరా కోసం 9,100 కిలోమీటర్ల మేర పైప్‌లైన్ నిర్మాణంలో ఉంది. మరో 21,900 కిలోమీటర్ల ప్రాజెక్టులకు ప్రతిపాదనలు ఉన్నాయి. 2023 మే నాటికి 25.3 బిలియన్ డాలర్ల అంచనా వ్యయంతో నిర్మాణంలో ఉన్న మొత్తం చమురు సరఫరా పైప్‌లైన్స్లో 49 శాతం ఆఫ్రికా, మధ్యప్రాచ్యంలో విస్తరించాయి. ఈ ప్రాంతాలు 4,400 కిలోమీటర్ల ముడి చమురు సరఫరా పైప్‌లైన్లను నిర్మిస్తున్నాయి. అలాగే 10,800 కిలోమీటర్ల ప్రాజెక్టులు ప్రతిపాదనలో ఉన్నాయి.

**2,800 కి.మీ. పొడవు!**

ప్రపంచంలో అతిపొడవైన ఎల్‌పీజీ పైప్‌లైన్ ప్రాజెక్టును భారత్ చేపట్టింది. ఇందుకోసం ప్రభుత్వ రంగ సంస్థలైన బీపీసీఎల్, హెచ్‌పీసీఎల్, ఇండియన్ ఆయిల్ సంయుక్తంగా ఐహెచ్‌బీఎల్ పేరుతో సంయుక్త భాగస్వామ్య కంపెనీని ఏర్పాటు చేశాయి. ప్రాజెక్టు కోసం 1.3 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెడుతున్నారు. 2,800 కిలోమీటర్ల పొడవైన ఈ పైప్‌లైన్ ప్రాజెక్టులో గుజరాత్‌లోని కాండ్లను ఉత్తరప్రదేశ్‌లోని గోరఖ్‌పూర్‌తో అనుసంధానిస్తారు. ఏటా 83 లక్షల టన్నుల ఎల్పీజీని రవాణా చేయగల సామర్థ్యం దీని సొంతం. ఇది దేశ మొత్తం ఎల్పీజీ డిమాండ్‌లో 25 శాతం.

# ఇందిరాగాంధీపై శశిథరూర్ సంచలన వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ:** కాంగ్రెస్ సీనియర్ నేత, తిరువనంతపురం ఎంపీ శశిథరూర్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇందిరా గాంధీ హయాంలో విధించిన ఎమర్జెన్సీని చీకటి అధ్యాయంగా అభివర్ణిస్తూ.. దాని నుంచి నేర్చుకోవాల్సిన పాఠాలు అంటూ ఓ విమర్శనాత్మక వ్యాసాన్ని రాశారాయన. ఎమర్జెన్సీ ఒక చీకటి అధ్యాయం. ఆ చీకటి అధ్యాయం నుంచి నేర్చుకోవాల్సిన విషయాలు ఎన్నో ఉన్నాయి. ఎమర్జెన్సీ కాలంలో స్వేచ్ఛను హరించారు. ప్రజాస్వామ్యాన్ని అణచివేసే ప్రయత్నం చేశారు.. అంటూ ఎమర్జెన్సీకి యాభై ఏళ్లు పూర్తైన సందర్భంగా "ప్రాజెక్టు సిండికేట్" అనే వెబ్‌సైట్‌లో ఆయన తన అభిప్రాయం వ్యక్తం చేస్తూ ఓ ఆర్టికల్ రాశారు. దేశంలో అంతర్గత గందరగోళాన్ని తొలగించడానికి, బయటి నుంచి వచ్చే ముప్పును ఎదుర్కోవడానికి ఎమర్జెన్సీలాంటి కఠినమైన నిర్ణయం తప్పనిసరి అని ఆమె(ఇందిరాగాంధీని ఉద్దేశించి..) భావించారు. కానీ, ఈ విధానాలు ప్రజలను తీవ్ర భయాందోళనకు గురిచేశాయి, అణచివేతతో కూడిన స్థితిలోకి ప్రజలను నెట్టివేశాయి అని పేర్కొన్నారాయన. అయితే స్వేచ్ఛను అణచివేసే చర్యలు ఎంత ప్రమాదకరమో, ప్రజల జీవితాలపై ఎంత తీవ్ర ప్రభావం చూపవచ్చో అంటూ నాటి ఇందిరా గాంధీ ప్రభుత్వ విధానాలను ప్రస్తావిస్తూ ఆయన పలు విమర్శలు చేశారు. 21 నెలలపాటు పౌర హక్కులను హరించి వేశారు. సంజయ్ గాంధీ నేతృత్వంలో బలవంతపు వాసెక్టమీ కార్యక్రమాలు.. పేద ప్రాంతాల్లో అమలయ్యాయి. ఢిల్లీలోని స్లమ్ ప్రాంతాలు కూల్చివేయబడ్డాయి, వేలాది మంది నిరాశ్రయులయ్యారు. న్యాయవ్యవస్థ ఒత్తిడికి లోనై, హేబియస్ కార్పస్ హక్కును కూడా నిలిపివేసింది. ఈ చర్యలు "అత్యధిక అధికారాన్ని" ఎలా దుర్వినియోగం చేయవచ్చో చూపించాయి. ఫలితంగా.. ప్రజలు 1977 ఎన్నికల్లో ఇందిరా గాంధీని తిరస్కరించి ప్రజాస్వామ్యాన్ని తిరిగి స్థాపించారు అని తన వ్యాసంలో థరూర్ పేర్కొన్నారు. ఎమర్జెన్సీని కేవలం భారత చరిత్రలోని చీకటి అధ్యాయంగా గుర్తుపెట్టుకోవడం కాకుండా, దాని నుంచి పాఠాలను నేర్చుకోవాలి. ప్రజాస్వామ్యం అనేది అది అపురూపమైన వారసత్వం. దానిని నిరంతరం పోషిస్తూ.. పరిరక్షించుకోవాలి. ఈ విషయం ప్రజలందరికీ ఎప్పటికీ గుర్తుండేలా చేయాలి. చరిత్ర మళ్లీ పునరావృతం కాకుండా.. స్వేచ్ఛను నిలుపుదాం అంటూ వ్యాసం ముగించారాయన. 2020లో.. జీ23 పేరిట విడుదలైన లేఖ కాంగ్రెస్‌లో కలకలం రేపింది. శశిథరూర్ సహా 23 మంది సీనియర్ నేతలు 'కాంగ్రెస్‌లో అంతర్గత ప్రజాస్వామ్యం, స్థిరమైన నాయకత్వం' కోరుతూ లేఖ రాయడం తీవ్ర చర్చనీయాంశమైంది. ఇది సోనియా గాంధీ కుటుంబానికి వ్యతిరేకంగా(మరీ ముఖ్యంగా అప్పటి రాహుల్ గాంధీ నాయకత్వాన్ని వ్యతిరేకిస్తూ..) తిరుగుబాటు లాగా భావించారంతా. అప్పటి నుంచి థరూర్‌కు, కాంగ్రెస్ అధిష్టానానికి గ్యాప్ మొదలైంది. తిరిగి.. 2022లో కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నికల సమయంలో ఈ గ్యాప్ మరోసారి బయటపడింది. శశిథరూర్ మల్లికార్జున ఖర్గేకు వ్యతిరేకంగా అధ్యక్ష పదవికి పోటీ చేశారు. ఖర్గే గెలిచినా, థరూర్‌కు 1,000కి పైగా ఓట్లు వచ్చాయి. అయితే పార్టీలో అంతర్గతంగా థరూర్‌కు మద్దతు ఉన్నట్లు ఈ ఎన్నిక స్పష్టం చేసింది. 2023-24.. శశిథరూర్ ఈ మధ్యకాలంలో తరచూ పార్టీ లైన్‌కు భిన్నంగా మాట్లాడారు. మరీ ముఖ్యంగా విదేశాంగ విధానాలపై ఆయన చేసిన వ్యాఖ్యలు కాంగ్రెస్‌లో కలకలం రేపాయి. కొన్ని సందర్భాల్లో ఆయన ప్రధానమంత్రి మోదీని ప్రశంసించడం పార్టీ నేతల్లో అసంతృప్తికి దారి తీసింది. అదే సమయంలో థరూర్ అభిప్రాయాల ఆధారంగానే కాం?గ్రెస్‌పైకి బీజేపీ విమర్శలు ఎక్కుపెట్టింది. 2025లో.. ఆపరేషన్ సిందూర్ తర్వాత కాంగ్రెస్‌కే షాకిస్తూ ఆ పార్టీ ఎంపీ శశిథరూర్‌ను అఖిలపక్ష బృందంలో ఎంపిక చేసింది బీజేపీ. పలు దేశాల సమావేశాల్లో థరూర్ మోదీ నాయకత్వంపై ప్రశ్నలు గుప్పించారు. ఇది ఆయన కొందరు కాంగ్రెస్ నేతలతో సోషల్ మీడియా వేదికగా వాగ్వాదానికి కారణమైంది. విదేశాల నుంచి తిరిగి వచ్చాక పార్టీ అధిష్టానంతో విభేదాలున్నాయని అంగీకరిస్తూనే.. అవి నాలుగు గోడల మధ్య చర్చించుకునే విషయమని కేరళలో స్పష్టం చేశారు. ఆపై ది హిందూ కోసం ఆయన రాసిన ఓ కథనం.. ప్రధాని మోదీ శక్తి, చురుకుదనం భారతదేశానికి ప్రధాన ఆస్తి అంటూ చేసిన వ్యాఖ్యలు కాంగ్రెస్‌కు మరింత ఆగ్రహం తెప్పించాయి. అయితే ఇవేవీ తాను బీజేపీలో చేరతాననే సంకేతాలు మాత్రం కాదని శశిథరూర్ తాజాగా స్పష్టత ఇచ్చారు. అయితే థరూర్‌పై చర్యలు ఉండబోవని కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు ఖర్గే ఇప్పటికే స్పష్టం చేశారు. ఈలోపే ఏకంగా ఇందిరాగాంధీ విధించిన ఎమర్జెన్సీని తప్పుబడుతూ మరో వ్యాసం రాయడం తీవ్ర చర్చనీయాంశమైంది. దీనిపై కాంగ్రెస్ అధిష్టానం ఎలా స్పందిస్తుందో చూడాలి.

## మోదీ అరుదైన ఘనత

దిల్లీ

ప్రధాని నరేంద్రమోదీ సరికొత్త మైలురాయిని చేరుకున్నారు. నమీబియా పార్లమెంటులో బుధవారం చేసిన ప్రసంగంతో కలిపితే 11 ఏళ్లలో 17 దేశాల పార్లమెంట్లను ఉద్దేశించి ఆయన మాట్లాడినట్లయింది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వాల తరఫున మొత్తం ప్రధానులందరూ కలిసి 17 పార్లమెంట్లలో ప్రసంగిస్తే ఒక్క మోదీ ఆ సంఖ్యను సమం చేశారు. దీనిపై భాజపా హర్షం వ్యక్తంచేసింది. వేరే దేశాలకు వెళ్లడం తప్పిస్తే దేశంలోని సమస్యలను పట్టించుకునే తీరిక మోదీకి ఎక్కడుందని కాంగ్రెస్ ఎద్దేవా చేసింది. ఐదు దేశాల పర్యటన సందర్భంగా ఘనా, ట్రినిడాడ్–టొబాగో, నమీబియా పార్లమెంట్లలో మోదీ ప్రసంగించడంతోపాటు పురస్కారాలు అందుకున్న విషయం తెలిసిందే. మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్నప్పుడు విదేశీ పార్లమెంట్లలో ఏడుసార్లు ప్రసంగించారు. ఇందిరాగాంధీ నాలుగుసార్లు, నెహ్రూ మూడుసార్లు, రాజీవ్ గాంధీ రెండుసార్లు, పీవీ నరసింహారావు ఒకసారి ప్రసంగించారు. మోదీ అమెరికా పార్లమెంటులో రెండుసార్లు మాట్లాడారు. విదేశీ పార్లమెంట్లలో ప్రసంగించడం ద్వారా మోదీ నాయకత్వానికి ప్రపంచస్థాయిలో గౌరవం దక్కుతోందని భాజపా ట్వీట్ చేసింది. ఆయన నాయకత్వంలో దేశ ప్రయోజనాలు పదిలమనే నమ్మకం ప్రజలకు ఉందని పార్టీ అధికార ప్రతినిధి సుధాంశు త్రివేది విలేకరుల సమావేశంలో చెప్పారు. సైనిక, దౌత్య, వాణిజ్య ప్రయోజనాలను ఆయన కాపాడతారన్నారు.

## 17కు పెరిగిన మృతుల సంఖ్య

వడోదర/అహ్మదాబాద్

గుజరాత్‌లోని వడోదర జిల్లాలో బుధవారం ఉదయం వంతెన పాక్షికంగా కుప్పకూలిన ఘటనలో మరణాల సంఖ్య గురువారానికి 17కు పెరిగింది. ఇంకా ఆచూకీలేకుండా పోయిన నలుగురి కోసం మహిసాగర్ నదీప్రవాహం వెంట ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్, గజ ఈతగాళ్ల బృందాలు విస్తృతంగా గాలింపు కొనసాగిస్తున్నాయి. ఆనంద్, వడోదర జిల్లాలను కలిపే 40 ఏళ్లనాటి ఏకైక గంభీర్ వంతెన కుప్పకూలడంతో రెండు జిల్లాల మధ్య రాకపోకలు పూర్తిగా తెగిపోయాయి. "పాద్రా పట్టణ సమీపంలో కూలిన గంభీర%–%ముజ్‌పూర్ వంతెన వద్ద గాలింపు కొనసాగుతోంది. వర్షాలు, నదీ ప్రవాహం వెంట బురద కారణంగా గాలింపు చర్యలకు తీవ్ర ఆటంకం కల్గుతోంది" అని వడోదర జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ రోహన్ ఆనంద్ చెప్పారు. నదీ ప్రవాహం మధ్యలో పడిపోయిన వాహనాలను లాగేందుకు, గాలింపు చర్యల కోసం తాత్కాలికంగా ప్రత్యేక వంతెనను నిర్మించామని వడోదర జిల్లా కలెక్టర్ అనిల్ ధమేలియా చెప్పారు.

**నాలుగేళ్లలో 16 వంతెన ప్రమాదాలు**

వంతెన కూలిన ఘటనపై విపక్ష కాంగ్రెస్ స్పందించింది. " గత నాలుగేళ్లలో రాష్ట్రంలో 16 వంతెన దుర్ఘటనలు జరిగాయి. ఈ అంశంలో సిట్‌తో దర్యాప్తు చేపట్టాల్సిందే. లేదంటే ఉద్యమం చేస్తాం. ప్రభుత్వపాలన అమోఘంగా ఉందంటూ ప్రసంగాలు, అడ్వర్టైజ్‌మెంట్లు ఇవ్వడంలోనే బీజేపీ నాయకత్వం, ప్రభుత్వ అధికారులు బిజీగా ఉన్నారు" అని కాంగ్రెస్ విమర్శించింది. రాష్ట్రంలో నాయకత్వలోపం ఉందని, ఇలాంటి ప్రభుత్వానికి ఓటర్లు సరైన సమయంలో బుద్ధి చెప్తారని కాంగ్రెస్ చీఫ్ ఖర్గే వ్యాఖ్యానించారు. మరోవైపు ఈ ఘటనలో వంతెనల తనిఖీలో నిర్లక్ష్యం వహించారంటూ రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖకు చెందిన నలుగురు ఇంజనీర్లను గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ గురువారం సస్పెండ్ చేశారు. రోడ్లు, భవనాల శాఖను ఆయన దగ్గరే ఉంది.

## 100 ఏళ్లైనా.. ఏఐతో ఆ స్థానాలను భర్తీ చేయడం సాధ్యం కాదు



ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రస్తుతం ఎవరి నోట విన్నా ఇదే మాట. ఇప్పుడు ఇది సర్వాంతర్యామి అయిపోయింది. ఎలాంటి ప్రశ్నకైనా ఇట్టే సమాధానం ఇస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా అన్ని రంగాల్లోనూ ఏఐ విస్తరించింది. దీంతో ఏఐ వినియోగం భారీగా పెరిగిపోయింది. ఇది మంచి విషయమే అయినప్పటికీ.. ఏఐ కారణంగా ప్రపంచ వ్యాప్తంగా ఉద్యోగుల్లో అభద్రతా భావం పెరిగిపోయింది. చాలా కంపెనీలు తమ ఉద్యోగులకు లేఆఫ్‌లు ప్రకటించి.. వారి స్థానాల్లో ఏఐని వినియోగిస్తున్నారు. దీంతో ప్రపంచ వ్యాప్తంగా ఉద్యోగుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ ఆందోళనల వేళ మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ కీలక వ్యాఖ్యలు చేశారు. వచ్చే 100 ఏళ్లైనా ప్రోగ్రామర్లను ఏఐ భర్తీ చేయలేదన్నారు. అంతేకాదు కోడింగ్ పైనా ఏఐ ప్రభావం ఉండదని చెప్పారు. ఓ ఇంటర్వ్యూలో బిల్‌గేట్స్ మాట్లాడుతూ.. 'కృత్రిమ మేధ అనేది ప్రోగ్రామింగ్ రంగంలో మనిషికి ప్రత్యామ్నాయం కాలేదు. కేవలం ఒక సహాయకారిగా మాత్రమే పనిచేస్తుంది. ప్రోగ్రామింగ్‌లో క్లిష్టమైన సమస్యగా భావించేదాన్ని క్రియేటీవ్‌గా పరిష్కరించాల్సి ఉంటుంది. ప్రోగ్రామింగ్‌లో అది సవాలుతో కూడుకున్న విషయం. మానవ మేధస్సు లేని యంత్రాలు (ఏఐ) అలా చేయలేవు' అని బిల్‌గేట్స్ వ్యాఖ్యానించారు. అదేవిధంగా కోడింగ్ అంటే కేవలం టైపింగ్ చేయడం కాదని.. చాలా లోతుగా ఆలోచించాల్సి ఉంటుందని బిల్‌గేట్స్ తెలిపారు. ఈ మేరకు భవిష్యత్తులో కోడింగ్, ఎనర్జీ మేనేజ్‌మెంట్, బయాలజీ రంగాలకు ఆటోమేషన్ ముప్పు తక్కువేనని ఆయన అంచనా వేశారు.

## సీఎంగా ఐదేళ్ల పాటు తానే కొనసాగుతా

**ఇంటర్నెట్‌డెస్క్:** కర్ణాటకలో సీఎంగా ఐదేళ్ల పాటు తానే కొనసాగుతానని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తేల్చి చెప్పారు. ఓ ఆంగ్ల ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో నాయకత్వ మార్పుపై వస్తున్న ఊహాగానాలను ఆయన కొట్టిపారేశారు. డీకే శివకుమార్‌ను ముఖ్యమంత్రిగా చేయడం కోసం తనను కాంగ్రెస్ హైకమాండ్ రాజీనామా చేయమని కోరినట్లు జరుగుతున్న ప్రచారం పూర్తిగా అవాస్తవమన్నారు. "సీఎంగా నేను ఐదేళ్లూ ఉంటాను. ఈ విషయాన్ని నేను ఎప్పుడో స్పష్టంగా చెప్పాను. జులై 2వ తేదీన కూడా దీనిపై ప్రకటన విడుదల చేశాను. ఆ సమయంలో డీకే శివకుమార్ కూడా అక్కడే ఉన్నారు. ఆయన కూడా పోటీదారే. అందులో తప్పు ఏముంది. 'కుర్చీ ఇప్పుడు ఖాళీగా లేదు' అని ఆయనే అన్నారు" అని పేర్కొన్నారు. నాయకత్వం రొటేషన్‌పై పార్టీ హైకమాండ్ టైమ్‌లైన్ లేదా సూచనలు ఏమీ చేయలేదని సిద్ధరామయ్య వెల్లడించారు. రెండున్నర సంవత్సరాల అంశాన్ని ఎవరూ నిర్ణయించలేదన్నారు. హైకమాండ్ నిర్ణయం తీసుకొంటే తమకు చెబుతుందని.. వాటిని తాము అమలుచేస్తామన్నారు. ఇక పార్టీ నాయకత్వంపై కాంగ్రెస్ రణ్‌దీప్ సుర్జేవాలా ఎటువంటి ప్రశ్నలు లేవనెత్తలేదన్నారు. డీకే శివకుమార్‌కు మద్దతు ఇచ్చే కొద్దిమంది ఎమ్మెల్యేలు ఉన్నారని అంగీకరించారు. తాను నేడు రాహుల్‌గాంధీ అపాయింట్‌మెంట్ కోరానని అయితే ఇప్పటివరకు దానిపై ఎలాంటి కన్ఫర్‌మేషన్ లేదని చెప్పారు. రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి ఆరోగ్యకరంగానే ఉందని సిద్ధరామయ్య వివరించారు. నిధుల కొరత లేదని.. తగినన్ని నిల్వలు ఉన్నాయన్నారు. ఒకట్రెండ్ ఇబ్బందులు ఉండొచ్చని.. అంతమాత్రాన రాష్ట్ర ప్రభుత్వం దివాలా తీసినట్లు కాదని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం దర్యాప్తు ఏజెన్సీలను దుర్వినియోగం చేస్తోందని చెప్పారు. ముఖ్యంగా ఈడీ కాంగ్రెస్ నాయకులనే టార్గెట్ చేస్తోందని ఆరోపించారు. మరోవైపు ముఖ్యమంత్రిగా కొనసాగుతానని సిద్ధరామయ్య ప్రకటించిన అనంతరం తాను చేసేది ఏమీలేదని ఆ పీఠంపై కన్నేసిన డీకే శివకుమార్ నిర్వేదంతో వ్యాఖ్యలు చేశారు. తాను చేసిన ప్రయత్నాలు విఫలమైనా, ప్రార్థనలు విఫలం కాలేదని ఆయన పేర్కొన్నారు. రెండున్నరేళ్ల అనంతరం ముఖ్యమంత్రి పీఠం విషయంలో మార్పు ఉంటుందని కాంగ్రెస్ అధికారంలో వచ్చినప్పటినుంచి ప్రచారం జరుగుతోంది.

# భయాందోళనలకు గురి చేసిన స్కై లాబ్

స్కై లాబ్... ఈ పేరు నేటి తరానికి అంతగా తెలియక పోవచ్చు. దాదాపు అర్ధ శతాబ్ది క్రితం జనజీవనాన్ని అతలాకుతలం చేసిన సంఘటన. ప్రధానంగా తెలంగాణ అదీ ఉత్తర తెలంగాణ ప్రజలను తీవ్ర భయ భ్రాంతులకు గురిచేసిన నేపథ్యం. యాభై ఏళ్ల పైబడిన వారిని కదిలిస్తే ఈ నాటికీ వెంటనే గుర్తుకు వచ్చి, ఆనాటి తీవ్ర భయాందోళనల పరిస్థితులను కళ్ళకు కట్టినట్లు వివరించే అరుదైన సంఘటనల అపురూప అపూర్వ దృశ్యం. అంతరిక్షం లో మానవులచే నిర్మించిన పరిశోధనా ఉపగ్రహం లాంటి పరికరాల నిర్మిత అతిపెద్ద కేంద్రాన్ని స్కైలాబ్ అంటారు. భూమి గురుత్వాకర్షణ శక్తిని ఛేదించి మొదటి కృత్రిమ ఉపగ్రహం స్పుత్నిక్-1ని 1957-అక్టోబర్‌లో అప్పటి సోవియట్ యూనియన్ పంపించడంతో అంతరిక్ష పరిశోధనలు వేగం పుంజు కున్నాయి. ఆ తర్వాత అంతరిక్షం లోనే మానవుడు పరిశోధనా కేంద్రాన్ని (స్కైలాబ్) స్థాపించి అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం, దానిలోనే ఉంటూ పరిశోధనలు చేస్తూ సౌర కుటుంబాన్ని గురించి ఎన్నో కొత్త విషయాలను తెలుసు కోవడానికి ఈ విజ్ఞానం ఉపయోగించు కున్నాడు. ఈ కేంద్రాన్ని అమెరికా, రష్యా, ఇతర అభివృద్ధి చెందిన దేశాలు అంతరిక్షంలో పరిశోధనలు చేయడానికి నిర్మించాయి. ఈ అంతరిక్ష కేంద్రం భూమి పరిభ్రమించే లోపలి కక్ష్యతో నిర్మించబడింది. ఈ అంతరిక్ష కేంద్రం భూమికి 278 నుండి 460 కి. మీ. ఎత్తులో ఉండి, సరాసరి గంటకు 27, 743 కి. మీ. వేగంతో పరిభ్రమిస్తూ ఉండేది. ఇది రోజుకు 16 సార్లు భూమి చుట్టూ ప్రదక్షిణలు చేసేది. ఈ కేంద్రంలో వ్యోమగాములు ఉంటూ, భూగోళ వాతావరణ అధ్యయనానికి, సమాచార ప్రసార సాధనంగా స్కై లాబ్ ను వినియోగించుకున్నారు. స్కైలాబ్ మొదటి యునైటెడ్ స్టేట్స్ అంతరిక్ష కేంద్రం, నాసా ప్రారంభించింది. మే 14 1973, ఫిబ్రవరి 1974 మధ్య 24 వారాల పాటు క్రియాశీలంగా ఉంది. ఇది అంతరిక్ష పరిశోధక నౌక. అమెరికా అంతరిక్ష సంస్థ నాసా దీన్ని రూపొందించింది. కక్ష్యలోకి ప్రవేశపెట్టిన దీని జీవిత కాలం ఏడేళ్లు. అయితే అంతరిక్షం లోకి పంపిన తర్వాత దీన్ని భూమి మీదకు తిరిగి సురక్షితంగా ఎలా తీసుకు రావాలన్న విషయంలో నాసా సరిగా వ్యవహరించలేదు. అయితే ల్యాబ్ గతి తప్పడం మొదలైంది. ఉపగ్రహ జీవిత కాలం ప్రణాళిక ప్రకారం 1974 లో స్కైల్యాబ్ జీవిత కాలం ముగిసిన తరువాత 8 -10 ఏళ్ళ వరకు కక్ష్యలోనే ఉండాల్సి ఉండగా, సౌర కార్యకలాపాలు ఎక్కువ కావడంతో ఉచ్ఛస్థాయిల్లో వాతావరణం పలుచబడి జీవిత కాలం సమయానికంటే ముందే స్కైల్యాబ్ భూ వాతావరణం లోకి ప్రవేశించింది. 1978 చివరలో స్కైలాబ్ నియంత్రణ కోల్పోయి గతి తప్పడం గుర్తించారు. చివరకు అది వేగంగా వచ్చి భూమిని ఢీకొనడం తప్ప వేరే మార్గం లేదని అంతా భావించారు. అదే విషయాన్ని నాటి ప్రధాన ప్రసార మాధ్యమం అయిన రేడియోల ద్వారా పదే పదే ప్రకటింప చేశారు. ఫలితంగా ప్రజలు విపరీత భయాందోళనలకు గురయ్యారు. ఇంకా భారత భూభాగంలోనే ఢీ కొంటుందన్న ప్రచారం ఊపందుకుంది. అదే సమయంలో తెలంగాణ ప్రాంతంలో... నిజామాబాద్ ఎక్కడైనా పడే అవకాశం ఉందంటూ పత్రికల్లో వెలువడ్డ వార్తలు మరింత ఆందోళనకు దారితీసింది. నాడు ఊరూరికీ పత్రికలు రాకున్నా, ఈ వార్తలు దావనంలా వ్యాపించాయి. నాటి ప్రధాన ప్రసార సాధనమైన రేడియో ఉన్న ఇళ్ళ వద్ద జనం గుమి కూడడం, భయాందోళనలకు లోనవడం సర్వ సాధారణంగా మారింది. తెలంగాణ మొత్తం స్కైలాబ్ బారిన పడుతుందన్న శరవేగ ప్రచారం చదువుకున్న, చదువులేని వారు అన్న తేడా లేకుండా తీవ్ర ఆందోళనలో ముంచెత్తి వేసింది. 1979లో జరిగిన ఈ సంఘటన మూడు వారాల పాటు ప్రతి ఆవాస ప్రాంతంలో ఆబాల గోపాలాన్ని కంటికి కునుకు లేకుండా చేసింది. స్కైలాబ్ వలన భూమికి భారీ నష్టం కలుగుతుందని శాస్త్రవేత్తలు కూడా ఆందోళన వ్యక్తం చేశారు. భూమి పై పడితే మహా ప్రళయం సంభవించి నట్టేనని భావించిన అనేక మంది ప్రజలు చాలామంది తమ జీవితాలకు అవే చివరి రోజులని భావించి ప్రాణాలను అరి చేతుల్లో పెట్టుకుని కాలం వెళ్ళ దీశారు. ఆకాశం నుంచి నక్షత్రం లాంటిది భూమిని ఢీకొన బోతోందని, దీంతో ప్రళయం వస్తుందని, మనుషులంతా చనిపోతారన్న ప్రచారం నానాటికీ అధికం అయింది. అయితే అంతరిక్షంలో 24 వారాల పాటు పనిచేసిన తరువాత, కక్ష్య క్షీణించి భూవాతావరణం లోకి ప్రవేశించి స్కై లాబ్ విచ్ఛిన్నమై పోయింది. అంతరిక్ష ముగ్గురు వ్యోమగాముల బృందం స్కైల్యాబ్ భూమిపై పడి నాశనమయ్యే లోపు తమకున్న పరిజ్ఞానంతో 1974 ఫిబ్రవరి 8 న భూమికి తిగి వచ్చేశారు. 1979 జూలై 11 న స్కైల్యాబ్ భూవాతావరణం లోకి ప్రవేశించి విచ్ఛిన్నమై పోయింది. స్కైలాబ్ కక్ష్య క్షీణించి, జూలై 11, 1979 న హిందూ మహాసముద్రం మీదుగా వాతావరణంలో కాలిపోయింది. దాని శకలాలు హిందూ మహా సముద్రం లోను, పశ్చిమా ఆస్ట్రేలియా లోనూ పడ్డాయి. ఇదిలా ఉంటే స్కై లాబ్ భూమిని ఢీకొని భారీ ప్రాణ, ఆస్తి తదితర నష్టం కలిగించ గలదనే ఉధృత ప్రచార నేపథ్యంలో...నాటి అవిభక్త ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి మర్రి చెన్నారెడ్డి... 1979 జూలై 11న ప్రముఖ పుణ్యక్షేత్రం అయిన ధర్మపురిలో శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి దేవస్థానం లో స్థానికుల సమక్షంలో, వేద పండితులతో కూడి భగవదారాధన లో గడపడం, ఆ తర్వాత హైదరాబాద్ కు తిరిగి వెళ్ళడం విశేషం..



# జనాభా పెరుగుదల- ఇతర వనరుల సంగతేమిటి?

1987లో ఈ రోజున ప్రపంచ జనాభా తొలిసారిగా 5 బిలియన్ల మైలురాయిని అధిగమించింది. అదే తరుణంలో ఐక్యరాజ్య సమితి 1989లో జూలై 11ను 'ప్రపంచ జనాభా దినోత్సవం'గా ప్రకటించింది. జనాభా పెరుగుదలతో ముడిపడి ఉన్న వనరుల కొరత, వాతావరణ మార్పులు, ఆహార సురక్ష, పౌష్టికాహారం లభ్యత వంటి విషయాలపై అంతర్జాతీయంగా అవగాహన పెంపొందించాలన్నదే దీని ఉద్దేశ్యం. భారతదేశం ఈ దినాన్ని విశేషంగా పాటిస్తూ, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వివిధ ప్రచార కార్యక్రమాలు, చైతన్య సదస్సులు, యువతలో అవగాహన పెంపు వంటి కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తోంది. జూలై 11 అనే ఒక నిర్దిష్ట తేదీ, కాలగమనంలో మానవాళికి, ముఖ్యంగా భారతదేశానికి కూడా మర్మమైన సందేశాలను అందించే ఘట్టంగా నిలిచింది. ఈ తేదీ ప్రపంచ చరిత్రలో సాంకేతిక విజ్ఞానం, సామాజిక సంధుల, రాజకీయ ప్రకంపనల, మానవ విలువల కలయికగా పరిణతమైందని చెప్పవచ్చు. జూలై 11 భారతదేశంలో ఎన్నో కీలక సంఘటనలకు వేదిక అయింది. 1997లో తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి జయలలిత అక్రమ ఆస్తుల కేసులో అరెస్టయ్యారు. ఆ రోజు చెన్నైలో పోలీసులు ఆమె నివాసాన్ని ముట్టడి చేసి అరెస్టు చేయడం దేశవ్యాప్తంగా రాజకీయ ప్రకంపనలు కలిగించింది. ఆమె అరెస్టు దక్షిణ భారత రాజకీయాలకు ఒక మలుపు తెచ్చింది. జాతీయ మీడియా అంతటా ఈ ఘటన ప్రధాన శీర్షికగా మారింది. 1979లో ఇదే రోజున అమెరికా తొలితరం అంతరిక్ష ప్రయోగశాల స్కైలాబ్ భూమిపైకి పతనం అయింది. భూమి ఆకర్షణకు లోనై అది దగ్ధమై పాశ్చాత్య ఆస్ట్రేలియా మరియు భారత మహాసముద్రం ప్రాంతాల్లో తుది మిగులు భాగాలు పడిపోయాయి. అప్పట్లో ఈ వార్త భారతదేశ గ్రామీణ ప్రాంతాల్లో కూడా భయాందోళన కలిగించింది. "స్కైలాబ్ పడిపోతోంది" అన్న ఊహాగానాలు ప్రజల్లో ఆందోళనకు దారితీశాయి. ఈ తేదీన భారత విజ్ఞాన రంగానికి వెలుగు నిచ్చిన శతేంద్రనాథ్ బోస్ వంటి శాస్త్రవేత్త జన్మించిన దినం కూడా కావడం విశేషం. 1894 జూలై 11న జన్మించిన బోస్, అల్‌బర్ట్ ఐన్‌స్టీన్‌తో కలిసి బోస్-ఐన్‌స్టీన్ గణిత సూత్రాలను అభివృద్ధి చేశారు. ఆయన పేరు మీదే "బోసాన్" అనే ఉపకణాన్ని నామకరణం చేయడం భారత శాస్త్రీయ కీర్తిని ప్రపంచానికి చాటి చెప్పింది. బోస్ స్ఫూర్తి భారత యువ శాస్త్రవేత్తలకు మార్గదర్శిగా నిలుస్తోంది. జూలై 11న జన్మించిన మరెన్నో విశిష్ట వ్యక్తులలో అమెరికా అధ్యక్షుడు జాన్ క్విన్సీ అడమ్స్, సాహిత్య రచయిత ఇ. బి. వైట్, ఫ్యాషన్ డిజైనర్ జార్జియో ఆర్మానీ వంటి వారు ఉన్నారు. వీరి జన్మదినాలు ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందినవే అయినా, భారత దేశానికి శతేంద్రనాథ్ బోస్ జన్మదినం ఎంతో గర్వకారణమైనది. భారతదేశ దృష్టిలో జూలై 11 కేవలం ఒక తేదీ మాత్రమే కాదు - అది జనాభాపై ఆలోచనకు, శాస్త్ర స్ఫూర్తిపై గౌరవానికి, రాజకీయ చైతన్యానికి, భూమి మీద మానవుడి బాధ్యత గుర్తించేందుకు ఓ గుర్తింపు దినంగా నిలుస్తోంది. జనాభా విపరీతంగా పెరుగుతున్న దేశంగా భారతదేశం ఈ దినాన్ని ఉపయోగించుకుని, అవగాహన పెంపు, సమర్ధ వనరుల వినియోగం, సమగ్ర అభివృద్ధి లక్ష్యాల వైపు పయనించాల్సిన అవసరం ఉంది. జూలై 11 ఈ విషయాల్ని గుర్తు చేస్తూ, గతానికి గౌరవం, వర్తమానానికి విశ్లేషణ, భవిష్యత్తుకు మార్గదర్శనం చేయగల ప్రత్యేకమైన దినంగా నిలుస్తోంది.



# జనాభా నియంత్రణపై అవగాహన ఉందా?

నిర్ణీత ప్రాంతంలో నివసించే ఒకే జాతికి చెందిన జీవుల సమూహమే జనాభా. ఒక నిర్ణీత కాల వ్యవధిలో జనాభాలో వచ్చే జననాల సంఖ్యను జనన రేటు అంటారు. ఇందులో సమగ్ర జనన రేటు, విశిష్ట జనన రేటు, శక్త్యర్థ జనన రేటు, జీవావరణ జనన రేటు అనే వివిధ లెక్కింపు విధానాలున్నాయి. అలాగే మరణాల రేటులో సమగ్ర, విశిష్ట, శక్త్యర్థ, జీవావరణ మరణ రేట్లు ఉంటాయి. మరణాల రేటుకంటే జననాల రేటు ఎక్కువ ఉన్నపుడే ఆ జనాభ్మా పరిమాణం పెరుగుతుంది. రోజు రోజుకు పెరుగి పోతున్న జనాభా, తద్వారా తలెత్తే దుష్పరిణామాలను వివరించేందుకు, సమస్యలపై అవగాహన కలిగించేందుకు ఏటా జులై 11 న ప్రపంచ జనాభా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా జనాభా పెరుగుదల, తగ్గుదలకు సంబంధించిన విషయాలుపై ప్రజలలో చైతన్యం కలిగించడానికి ఐక్యరాజ్య సమితి 1989లో దీనిని ప్రారంభించింది. 11-07- 1987న జన్మించిన ఒక శిశువుతో ప్రపంచ జనాభా 500 కోట్లకు చేరింది. ఆరోజునే ప్రపంచ జనాభా దినంగా ఐక్యరాజ్య సమితి ప్రకటించింది. 1989 నుండి జులై 11వ తేదీన ప్రపంచ జనాభా దినోత్సవంగా పాటిస్తున్నారు. ప్రపంచ జనాభాలో 40 శాతం మూడవ ప్రపంచ దేశాలైన ఇండియా, చైనాలలోనే ఉన్నారు. ప్రపంచ జనాభా ప్రతి సంవత్సరం 9 కోట్ల 20 లక్షలు అదనంగా పెరుగుతోంది. క్రీస్తు శకం 1000వ శతాబ్దంలో ప్రపంచ జనాభా కేవలం 40 కోట్లు మాత్రమే. 1850లలో మొదటిసారి జనాభా వందకోట్లను దాటింది. అక్కణ్నించి కేవలం 150 ఏళ్ల కాలంలోనే 650 కోట్లను దాటేసింది. వచ్చే యాభై ఏళ్లలో 900 కోట్లకు చేరుకుంటుందని అంచనా. ఐక్యరాజ్య సమితి నివేదిక ప్రకారం 2024 కల్లా భారత్, చైనాల జనాభా 1.44 బిలియన్లుగా ఉంటుంది. అప్పటికే చైనా జనాభాను మించుతుంది. భారత దేశంలో 1872 నుంచి 2011 వరకు మొత్తం 15 పర్యాయాలు జనగణన చేశారు. 2011లో 15వ సారి 28 రాష్ట్రాలు, 7 కేంద్ర పాలిత ప్రాంతాల్లో జనగణన నిర్వహించారు. అప్పటికి తెలంగాణ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో భాగంగా ఉంది. భారతదేశంలో తెలంగాణ 29వ రాష్ట్రంగా ఆవిర్భవించిన తర్వాత జనగణన ఒక్కసారి కూడా చేపట్టలేదు. 2011 గణాంకాల ప్రకారం భారతదేశ జనాభా 1,21,05,69,573. తెలంగాణ రాష్ట్ర జనాభా 3,51,93,978. తెలంగాణ ప్రస్తుత జనాభా 3,50,03,674. ఖమ్మం జిల్లాలో 327 గ్రామాలను (7 మండలాలు) ఆంధ్రప్రదేశ్‌లో కలిపారు. 2001-11లో భారతదేశ జనాభా వృద్ధిరేటు 17.7 శాతం..రాష్ట్రంలో 2001-11 మధ్య కాలంలో జనాభా వృద్ధిరేటు 13.58 శాతం. 2011 లెక్కల ప్రకారం భారత్‌లో సగటు పట్టణ జనాభా శాతం 31.2 ఉండగా, రాష్ట్రంలో పట్టణ జనాభా శాతం 38.67గా ఉంది. అంటే రాష్ట్ర పట్టణ జనాభా జాతీయ సగటు కంటే ఎక్కువగా ఉన్నట్లు గమనించవచ్చు. రాష్ట్రంలో గ్రామీణ జనాభా ప్రస్తుతం 213.95 లక్షల మంది. రాష్ట్ర మొత్తం జనాభాలో గ్రామీణ జనాభా వాటా ప్రస్తుతం 61.12 శాతం. 2020 మార్చి నాటికి ప్రపంచ జనాభా7.8 బిలియన్ల కు చేరినట్లు అంచనా. 2023 వరకు 8 బిలియన్లకు, 2037 వరకు 9, మరియు 2055 వరకు 10 బిలియన్ల కు చేరనున్నట్లు అంచనా. యునైటెడ్ నేషన్స్ డాటా ప్రకారం 2020 జూలై 9 నాటికి భారత జనాభా 1,380,270,828 ఉన్నట్లు అంచనా. అంటే ప్రపంచ జనాభాలో ఇది 17.7%. పెరుగుతున్న జనాభాలో అభివృద్ధి చెందుతున్న దేశాలు కీలకపాత్ర పోషిస్తున్నట్టు ఈ సందర్భంగా ఐక్య రాజ్య సమితి అభిప్రాయ పడింది. భారత్, అమెరికా, చైనా, బంగ్లాదేశ్, పాకిస్థాన్ తదితర తొమ్మిది దేశాలు వచ్చే 2050 నాటికి ప్రపంచ జనాభాలో సగం శాతాన్ని ఆక్రమిస్తాయని సమితి తెలిపింది. ప్రపంచ జనాభా మొత్తంగా అడ్డూ అదుపూ లేకుండా పెరిగి పోతోంది. అవసరాలు తీర్చే వనరులు ఆ స్థాయిని అందుకో లేక పోతున్నాయి. ఆశలు, ఆకాంక్షలు అపరిమితం అయిపోతున్నాయి. తీర్చగలిగే సంపద, సేవలు, సరుకులు అంతరించి పోతున్నాయి. పర్యవసానం జన విస్ఫోటనం. ప్రజలు భూమికి భారమై, శాపమై పోతున్నారు. కనుకనే దేశాల మధ్య జల, జన యుద్ధాలు, ఆధిపత్య పోరాటాలు, భూమి, సహజ సంపదలను దోచుకోవడాలు, దాచుకోవడాలు జరుగు తున్నాయి. జనాభా పెరుగుదల ఆహార పదార్థాల ఉత్పత్తి పెరుగుదల కంటే చాలా ఎక్కువగా ఉంటోంది. అందువల్ల డిమాండ్ అధికంగా పెరిగి సప్లై తగ్గుమొహం పట్టడంతో ధరలు పెరిగి పోతున్నాయి. డిమాండ్, సప్లయిల మధ్య అగాధం పెరిగి పోతోంది. పర్యవసానంగా ఉన్నవాడు కొనుక్కో గలుగు తున్నాడు. లేనివాడు ఆకలికి గురి అవుతున్నాడు. కనుక ప్రపంచంలో అనేకచోట్ల ఆకలి చావులు సంభవిస్తున్నాయి. ఆఫ్రికా దేశాలలో సంభవించే లక్షల ఆకలి చావులే దీనికి సాక్షీ భూతాలు. ప్రకృతి వనరులకు సహజ సంపదలకు, జల, భూ వనరులకు ఒక పరిమితి ఉంది. అవి ఒక పరిమితికి మించని జనాభా అవసరాలకు మాత్రమే ఉపకరించ బడతాయి. ఆ పరిమితికి మించి జనాభా ఉంటే నిరుపయోగ స్థాయికి చేరుకుంటాయి. పైగా మితిమీరిన సేద్యం, వినియోగం, దుర్వినియోగం వలన భూసారం తగ్గి తరుగుదల కాలుష్యం చోటు చేసుకుంటాయి. సంపదలు సరిపోవు. పనికిరావు. ఆపైన దారిద్ర్యము, ప్రకృతి వైపరీత్యాలతో పాటు ఒకరి నొకరు దోచుకోవడాలు, మోసాలు, దౌర్జన్యాలు, దొంగతనాలు చోటు చేసుకుంటాయి. సమాజం అదుపు తప్పుతుంది. మన దేశం జనాభా పెరుగుదల ఇదే రీతిలో కొనసాగితే 2025 నాటికల్లా భారత్ చైనాను అధిగమించి ప్రపంచంలో అత్యధిక జనాభాగల దేశంగా ఆవిర్భవించడం తథ్యం అని అమెరికా గణన సంస్థ వెల్లడించింది. సత్వరమే భారత్ దిద్దుబాటు చర్యలు, జనస్థిరీకరణ, నియంత్రణకు పూను కోకుంటే... ఆఫ్రికా దేశాల మాదిరి ఆకలి, దారిద్ర్యము, కరువు రక్కసులు పడగలు విప్పడం అనివార్యం అనడంలో సందేహం అక్కర లేదు. ప్రపంచంలోనే కుటుంబ నియంత్రణ పథకాలను అధికారికంగా ప్రవేశపెట్టిన దేశం మన దేశమే. 1950లోనే కుటుంబ నియంత్రణ కొరకై నూతన సూత్రీకరణాలను చేసి లక్షలు, కోట్లు ఖర్చు చేసింది. కారణాలు ఎవయినా ఆశించిన ఫలితాలు సాధించలేక పోయాము. ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు రాకపోవడం, ప్రభుత్వ పథకాలలో అవకతవకలు, పారదర్శకత లోపించడం, మూఢనమ్మకాలు, అవిద్య, స్త్రీ సాధికారిత లేకపోవడం లాంటివి అవరోధాలైనాయి. అయినా భారత్‌లో జనాభా నియంత్రణ పథక అమలు వల్ల మన ఆర్థిక రంగానికి అనుగుణంగా అన్ని కోణాలలో తీర్చి దిద్దడం, ఆర్థిక పరిస్థితిని మెరుగు పర్చడం, జన జీవన శైలిని, ప్రమాణాలను వృద్ధి పర్చడం జరిగింది. ఈ భూమీద వందకోట్ల మందికి పౌష్టికాహారం దొరకడం లేదు. 40 కోట్ల మందికి ఆహారం దొరకడం లేదు. ఈ విషయాలను దృష్టిలో ఉంచుకొని అధిక జనాభాగల దేశాలు తక్షణమే జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రజలు మూఢనమ్మకాలను వీడి, కులాలకు, మతాలకు అతీతంగా కుటుంబ నియంత్రణ పథకాలను ఆచరించాలి. మహిళా సాధికారిత పెంచాలి. స్త్రీ విద్యను ప్రోత్సహించాలి. స్త్రీ విద్యావంతు రాలైతే సమాజం ఉన్నతస్థాయికి చేరడం ఖాయ మని గ్రహించాలి. జనాభాను అదుపుచేసి విద్యా వ్యాప్తి చేసి ప్రతి ఒక్కరు మానవ వనరుగా మారిన రోజున దేశభ్యుదయానికి ఎన్నో మార్గాలున్నాయి అనడంలో అతిశయోక్తి ఏ మాత్రమూ లేదు. జన స్థిరీకరణ, నియంత్రణ, ప్రస్తుత ఆర్థిక రంగానికి అనుసంధానం చేస్తే జన జీవనజ్యోతి దేదీపమాన్యంగా వెలుగుతుంది. భూమాత భారం తగ్గుతుంది. పర్యావరణ నిపుణుల ప్రకారం జనాభా పెరుగుదలను తగ్గించకుంటే ప్రకృతే ఆ పనిని సమూలంగా చేపడుతుంది. భూకంపాలు, సునామీలు, వరదలు లాంటి బీభత్సాలతో అధిక భారాన్ని భూమాతే తక్కువ చేసుకుంటుంది. కనుక జనాభా నియంత్రణ మన అందరి కర్తవ్యం. జనాభా పెరుగుదల వల్ల కలిగే నష్టాలు, ఆర్థికంగా కుంగిపోవడం, నిరక్షరాస్యత, అవసరాలు తీరకపోవడం, భూమిపై స్థలం సరిపోకపోవడం లాంటి సమస్యలను ఆయా ప్రభుత్వాలు ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి. ఈ విషయాలపై వారికి క్షుణ్ణంగా అవగాహన కల్పించి, వాళ్లే వాలంటరీగా కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయించుకునేలా ప్రోత్సహించాలి. ఈ రకంగా ఎవరికివారు జనాభా నియంత్రణకు పూనుకున్నట్లయితే భూమాత భారాన్ని కాస్తయినా తగ్గించిన వారవుతాము. అభివృద్ధిలో పాలు పంచుకున్న వారం అవుతాము.

# ఎస్సీలో చేరడానికి అన్ని పార్టీలు ఎస్సీ సామాజిక వర్గాల మద్దతు కూడగట్టిన గోపి రజక

### పెండింగ్ విద్యుత్ బకాయిలు తక్షణమే విడుదల చేయాలి ? కోలిపాక లక్ష్మణ్

### మేడ్చల్ జిల్లా గౌరవ అధ్యక్షుడు గా మైలారం జనార్దన ,కాప్ర మండల అధ్యక్షులుగా పొలాస కిరణ్ కుమార్

**మేడ్చల్, జూలై 10( ప్రభాత సూర్య):** దేశవ్యాప్తంగా ఒకే కులవృత్తి చేస్తున్న దోభీలను భిన్న రిజర్వేషన్ల వల్ల ఓబీసీలుగా ఉన్న 11 రాష్ట్రాలను సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా వెనక్కు నెట్టివేయబడ్డారని రాష్ట్ర అధికార ప్రతినిధి ముత్యాల నర్సింగరావు ఆవేదన వ్యక్తం చేశారు. మేడ్చల్ జిల్లా జవహర్ నగర్ అంబెద్కర్ నగర్ లో తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి జిల్లా అధ్యక్షులు శాగంటి వెంకటేష్, జిల్లా యూత్ అధ్యక్షులు పోలాస సాయికుమార్ అధ్యక్షతన గురువారం ఏర్పాటు చేసిన జిల్లా ముఖ్యనాయకుల సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోలిపాక లక్ష్మణ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు సాంబరాజు కుమార్, రాష్ట్ర అధికార ప్రతినిధి ముత్యాల నర్సింగరావు హాజరై మాట్లాడుతూ బీజేపీ, కాంగ్రెస్, టీడీపీ, టీఆర్ఎస్, బీఎస్పీ పార్టీలతో పాటు మాల మాదిగ సామాజిక వర్గాల జాతీయ, రాష్ట్ర నాయకులు మద్దతు తెలిపారు కాబట్టి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే రజక కులస్తులను ఎస్సీ జాబితాలో చేర్చడానికి కృషి చేయాలని కోరారు. రజక కులవృత్తిదారులు ఉపయోగిస్తున్న 250 యూనిట్ల ఉచిత విద్యుత్ బిల్లులు తడిచి మోపెడవుతున్నాయని రాష్ట్ర వ్యాప్తంగా అయోమయానికి గురవుతున్నారు .కావున పెండింగ్ విద్యుత్ బకాయిలు తక్షణమే విడుదల చేసి రజక వృత్తి దారులను ఆదుకోవాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోలిపాక లక్ష్మణ్ అన్నారు. మేడ్చల్ జిల్లా కమిటీ విస్తరణలో భాగంగా తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి మేడ్చల్ జిల్లా గౌరవ అధ్యక్షుడుగా మైలారం జనార్ధన్, మేడ్చల్ జిల్లా



సంయుక్త కార్యదర్శిగా పోలాస అశోక్ కుమార్, కాప్ర మండల అధ్యక్షులుగా పొలాస కిరణ్ కుమార్, కాప్రా మండల కార్యదర్శిగా ఓరుగంటి చంద్రమౌళి లను నియమిస్తూ జిల్లా అధ్యక్షులు శాగంటి వెంకటేష్, జిల్లా యూత్ అధ్యక్షులు పోలాస సాయికుమార్ వారికి నియామక పత్రాలు అందజేశారు. ఈసందర్భంగా నూతన సభ్యులు మాట్లాడుతూ మాపై నమ్మకంతో అప్పజెప్పిన భాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తామన్నారు.నూతన సభ్యులకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యూత్ మీడియా సెక్రెటరీ రాయపర్తి అజయ్, దసారం సతీష్ ,ఇటికాల సిద్దయ్య, సిహెచ్ సత్తయ్య,ఈ రాజు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సమావేశాలను జయప్రదం చేయండి

**కొండమడుగు నర్సింహ్మా**

**బీబీనగర్, జూలై 10( ప్రభాత సూర్య):** ఈనెల 23, 24 తేదీలలో బీబీనగర్ మండల కేంద్రంలోని పి.ఆర్.జి ఫంక్షన్ హాల్లో నిర్వహిస్తున్న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సమావేశాలను జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా పిలుపునిచ్చారు. గురువారం బీబీనగర్ మండల కేంద్రంలోని బ్రాహ్మణపల్లి రోడ్డు చౌరస్తాలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ సమావేశాలను జయప్రదం చేయాలని కోరుతు " కరపత్రము " ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ అట్టడు వర్గాల హక్కుల కోసం కూలి పెంచాలని, భూమి పంచాలని, జాతీయ గ్రామీణ ఉపాధి పథకాన్ని పరిరక్షించాలని నిరంతరం అనేక పోరాటాలు నిర్వహిస్తూ వ్యవసాయ కార్మికులకు, పేదలకు అండగా నిలుస్తుంది వ్యవసాయ కార్మిక సంఘమని అన్నారు. 1936 లో ఏర్పడిన వ్యవసాయ కార్మిక సంఘం గ్రామీణ స్థాయిలో పెత్తందార్లు కొనసాగిస్తున్న ఆర్థిక దోపిడీకి, శ్రమ దోపిడీకి, సామాజిక అణిచివేతకు, కుల వివక్షతకు వ్యతిరేకంగా అనేక పోరాటాలు నిర్వహించిందని తెలిపారు. దేశవ్యాప్తంగా మిగులు భూములను పేదలకు పంచాలని పోరాడి భూమిలేని పేదలకు లక్షలాది ఎకరాల భూమిని పంచిన చరిత్ర వ్యవసాయ కార్మిక సంఘానికి ఉందని అన్నారు. స్వాతంత్రం వచ్చి 77 సంవత్సరాలు గడుస్తున్నా నేటికీ ఇంకా అనేక మందికి ఇండ్లు, ఇండ్ల స్థలాలు, దున్నుకొని జీవించడానికి సెంట్ భూమి కూడా లేని వారు లక్షలాదిగా ఉన్నారని ఆవేదన వెలుగుచ్చారు. కేంద్రంలోని బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తూ నిరుద్యోగాన్ని పెంచుతుందని తెలిపారు. ఎన్నో పోరాటాల ఫలితంగా వచ్చిన గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ఎత్తివేయాలనే కుట్రలో భాగంగా ప్రతి బడ్జెట్లో నిధులు తగ్గిస్తూ కొత్త కొత్త జీవోలు తెచ్చి ఉపాధికి ఉరి పెడుతుందని



విమర్శించారు. మరోవైపు నిత్యవసర వస్తువుల ధరలు పెంచి, ప్రజా పంపిణీ వ్యవస్థనే లేకుండా చేయాలని చూస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఇచ్చిన హామీలు అమలు చేయకుండా కాలం ఎల్లదీస్తుందని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విధానాలపైన, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న భూ సమస్యలపైన పోరాటాలను రూపొందించడానికి బీబీనగర్ లో నిర్వహిస్తున్న రాష్ట్ర కమిటీ సమావేశాల్లో చర్చించి ఉద్యమాలు చేపడతామని తెలియజేశారు. ఈ సమావేశాలకు ముఖ్య అతిధులుగా అఖిల భారత వ్యవసాయ కార్మిక జాతీయ ప్రధాన కార్యదర్శి బి. వెంకట్, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి. నాగయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. వెంకట్రాములు తోపాటు రాష్ట్రీయ వ్యాప్తంగా ఉన్న రాష్ట్ర కమిటీ సభ్యులకు కూడా పాల్గొంటున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు గాడి శ్రీనివాస్, సిఐటియు మండల కన్వీనర్ కందాడి దేవేందర్ రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం, ప్రజాసంఘాల నాయకులు చింతల సుబ్బారెడ్డి, ఓవల్దాస్ సతీష్ , నోముల బస్వా రెడ్డి, నోముల ఎల్లారెడ్డి, బానోతు శంకర్, మంచాల స్వరూప, రుక్మిణి, బి. కుమార్, డి. వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కు ఎవరికైనా ఉంటుంది

### బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరు రామచంద్రారెడ్డిపైన కాంగ్రెస్ నాయకులు చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం

### బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్

**రాజపేట, జూలై 10( ప్రభాత సూర్య)** ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య గెలిచిన వెంటనే తన జీతాన్ని ప్రజాసేవకు వినియోగిస్తానని హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తుచేస్తూ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కల్లూరు రామచంద్రారెడ్డి మీ 18 నెలల జీతాన్ని ఎవరికోసం ఖర్చు పెట్టారు శ్వేత పత్రం విడుదల చేయాలని సోషల్ మీడియా వేదికగా ప్రశ్నించడం జరిగింది. దానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు రెచ్చిపోయి రామచంద్ర రెడ్డి మీద తీవ్ర ఆరోపణలను చేయడం జరిగింది. కాంగ్రెస్ నాయకుల వ్యాఖ్యలను ఖండిస్తూ రాజాపేట బీఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన పత్రిక సమావేశంలో సట్టు తిరుమలేష్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కు ఎవరికైనా ఉంటుందని మీరు ఇచ్చిన హామీలను గుర్తుచేస్తూ శ్వేత పత్రం విడుదల చేయాలని అడిగిన బిఆర్ఎస్ నాయకులు కల్లూరు రామచందర్ రెడ్డి పైన కాంగ్రెస్ పార్టీ నాయకులను బీర్ల ఐలయ్య ఉసిగొలిపి ఇష్టానుసారంగా మాట్లాడడాన్ని వారి విజ్ఞతకే వదిలేస్తున్నామని ఆలేరు నియోజకవర్గంలో గత 20 సంవత్సరాలుగా వారు స్వచ్ఛందంగా ఎన్నో సేవా కార్యక్రమాలను నిర్వహించారని ఇటీవల ఎమ్మెల్యే ఇంట్లో ఆత్మహత్య చేసుకున్న గంధమల్ల రవి కుటుంబాన్ని పరామ




ర్శించి 50 వేల రూపాయల ఆర్థిక సాయాన్ని అందించడం కూడా జరిగిందని అలాంటి వ్యక్తి పైన ఆరోపణలు చేయడాన్ని బిఆర్ఎస్ నాయకులు హెచ్చరించడం జరిగింది. గతంలో మీ పార్టీలో ఉన్నప్పుడు మీ కార్యకర్తల చేత వారిని అవమానించి పార్టీలో నుండి బయటికి వెళ్లే విధంగా చేసిన ఘనత మీది కదా. వారు మీలాగా ఎక్కడ అక్రమాలు కబ్జాలు చేసిన దాఖలాలు లేవు అలాంటి వారిపైన ఆరోపణలు చేస్తే ఆకాశం మీద ఉమ్మ వేసినట్టే మీరు విమర్శకు ప్రతి విమర్శలు మానేసి ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని మరొకసారి టిఆర్ఎస్ నాయకుల పైన ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడితే ఊరుకోబోమని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాజాపేట మండల సెక్రెటరీ జనరల్ సందిల భాస్కర్ గౌడ్, మండల యువజన అధ్యక్షులు పల్లె సంతోష్ గౌడ్, జల సాధన సమితి అధ్యక్షులు ఎర్రగోకుల జస్వంత్,పారుపల్లి మాజీ సర్పంచ్ బొంగోని ఉప్పలయ్య గౌడ్, ఎడ్ల రామచంద్రారెడ్డి, సీనియర్ నాయకులు అంకతి సుదర్శన్, సోషల్ మీడియా అధ్యక్షుడు గంధమల్ల సురేష్, నర్సాపురం గ్రామ శాఖ అధ్యక్షుడు ఎమ్మా భాస్కర్ రెడ్డి, రామిడి అశోక్ రెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ మోత్కుపల్లి, బాలకృష్ణ,గొల్లన రవి తదితరులు పాల్గొన్నారు.

## విశ్వగురు వ్యాసమహర్షి వచనాలు సదా ఆచరణీయం



**చౌటుప్పల్.జులై 10. ప్రభాత సూర్య** అక్షర కళాభారతి సాహిత్య సాంస్కృతిక సంస్థ చౌటుప్పల ఆధ్వర్యంలో వేద వ్యాసుని జయంతోత్సవాలను చౌటుప్పల పురపాలిక కేంద్రంలో గట్టు శ్రీరాములు ఫంక్షన్ హాల్ లో సంస్థ ఉపాధ్యక్షులు కానుగుల వెంకటయ్య అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా ప్రముఖ సాహితీవేత్త ప్రధాన కార్యదర్శి బడుగు శ్రీరాములు పాల్గొని మాట్లాడుతూ... వేద వ్యాసుని సందేశాలు వచనాలు సదా ఆచరణీయమని,వాటిని త్రికరణ శుద్ధిగా పాటిస్తే సమాజం శాంతి ధామం అవుతుందని అన్నారు. ఈ గురు పూర్ణిమ నీ పురస్కరించుకొని ప్రముఖ పంచాంగ గణిత సిద్ధాంతి బ్రహ్మశ్రీ రాచకొండ వేణు కుమార్ ఆచార్య,ఆరోగ్య సమాజ స్థాపన కై కృషి చేస్తున్న డాక్టర్ అవ్వారు శ్రీనివాస్ ప్రసాద్,సమాజ హితైసులు అయ్యాడపు ప్రతాపరెడ్డి,జిల్లా చంద్రం, ఎదునోజు విశ్వనాథ ఆచార్య బ్రహ్మశ్రీ రాచకొండ భాస్కరాచార్య లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు బడుగు జయప్రకాష్, కాసోజు విద్యారాణి,బాలగోని వెంకటేశం,పోలోజు రాజు, పోలోజు వెంకటాచారి, దేశగొనీ శ్రీశైలం గౌడ్, సమాచార హక్కు రక్షణ చట్టం -2005 యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు దబ్బటి శేఖర్, నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ,ఎస్టీ ఉపాధ్యాయ ఉద్యోగులకు పదోన్నతులు కల్పించాలి

### ఎస్సీ,ఎస్టీ ఉపాధ్యాయ సంఘం యాదాద్రి జిల్లా అధ్యక్షులు బోయ రాములు



**చౌటుప్పల్.జులై 10. ప్రభాత సూర్య:** అడక్వసిని రద్దుచేసి ఎస్ టి, ఎస్ సి, ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాలని ఎస్సీ,ఎస్టీ ఉపాధ్యాయ సంఘం యాదాద్రి జిల్లా అధ్యక్షులు బోయరాములు అన్నారు. గురువారం చౌటుప్పల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం జరుగుతున్న గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల పదోన్నతులలో జీవో నెంబర్ 2 లో ఉన్న అడక్వసి వల్ల అనేక మంది ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయులకు ప్రమోషన్స్ రాక అన్యాయం జరుగుతుందన్నారు. కావున జీవో నెంబర్ 2 లో ఉన్నటువంటి అడక్వసీ అనే పదాన్ని తొలగించి ఎస్సీ,ఎస్టీ ఉద్యోగ ఉపాధ్యాయులందరికీ ప్రమోషన్స్లో న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు .అలాగే ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ ఉద్యోగులు ఇన్ సర్వీసులో హయ్యర్ ఎడ్యుకేషన్ చేయుటకు సంబంధించిన జి.ఓ. 342 పూర్తి స్థాయిలో అమలు చేయుటకు అడ్డంకిగా ఉన్న 26559 మెమో ను రద్దు చేసి ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ ఉద్యోగులు హయ్యర్ ఎడ్యుకేషన్ చేయుటకు అవకాశం కల్పించాలని భోయ రాములు రాష్ట్ర ప్రభుత్వన్ని కోరారు.

## కల్లు దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన ఎక్సైజ్ అధికారులు



**మద్దూర్, జూలై 10 ప్రభాత వార్త** నారాయణపేట జిల్లా మద్దూర్ పట్టణ కేంద్రంలో ఎక్సైజ్ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించి కల్లు షాంపిల్స్ తీసుకొని అక్కడికక్కడే టెస్టింగ్ చేశారు. ఎటువంటి మత్తు పదార్థాలు శాంపిక్స్ లో కనిపించలేదని అనంతరం కొన్నింటిని మాత్రం హైదరాబాద్ ల్యాబ్ కు పంపించడం జరిగిందని ఎక్సైజ్ ఎస్సై జబ్బార్ తెలిపారు . ఈ తనిఖీలు ఎక్సైజ్ జిల్లా అధికారుల ఆదేశానుసారం మాత్రమే చేయడం జరిగిందని వారు వివరించారు ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే





**చొప్పదండి, జూలై 10( ప్రభాత సూర్య):** చొప్పదండి మండలంలో శాసనసభ్యులు మేడిపల్లి సత్యం, అధికారులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ శ్రేణులతో కలిసి సుడిగాలి పర్యటన చేశారు. పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో భాగంగా చొప్పదండి మున్సిపాలిటీ ద్వారా కొనుగోలు చేసిన ఇంటింటి నుండి తడి చెత్త పొడిచెత్త సేకరించే 40 లక్షల రూపాయల విలువ గల ఐదు నూతన వాహనాలను ప్రారంభించడంతో పాటు, జవహర్ నవోదయ విద్యాలయంలో 15 లక్షల రూపాయల నిధులతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి అనంతరం విద్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన వనమహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆర్నకొండ గ్రామంలో ఎమ్మెల్యే నిధులతో మడేలయ్య స్వామి గుడి వద్ద నూతనగా ఏర్పాటు చేసిన బోర్ మోటార్, రాజన్నల కులస్తుల గొర్రె మేకల సహకార మార్కెట్టులో ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైటును ప్రారంభించి బస్టాండ్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. గురుపౌర్ణమి పురస్కరించుకుని మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, రామడుగు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జవ్వాజి హరీష్, పలువురు అధికారులు, కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి



**సంస్థాన్ నారాయణపురం, జూలై 10( ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన కిష్టం పార్వతమ్మ బుధవారం మధ్యాహ్నం అనారోగ్యంతో మరణించారు. వారి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించివారి కుటుంబ సభ్యులకు 5,000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేసిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ, కార్యదర్శి ఏపూరి సతీష్, భూపని బలరాం, మాజీ వార్డ్ సభ్యులు ఉప్పరగొని యాదయ్య, బోయ నరసింహ, యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఉప్పల నాగరాజు, ఎర్రోళ్ల ముత్త య్య, బోయ శంకరయ్య, యువజన కాంగ్రెస్ కార్యదర్శి కొండ నవీన్ గౌడ్, బంగారు సత్తయ్య, దుర్గా%శీ% లింగస్వామి,సింగం కృష్ణ,ఏనుగు శివ, చెదురువెల్లి అబ్బాయ్య తదితరులు పాల్గొన్నారు

## బిజెపి పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందజేత



**సంస్థాన్ నారాయణపురం, జూలై 10( ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలోని మర్రిబావి తండా గ్రామపంచాయతీకి చెందిన భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకుడు సభావత్ కిషన్ నాయక్ ఇటీవల మరణించడంతో వారి కుటుంబానికి భారతీయ జనతా పార్టీ మండల శాఖ తరపున ?10,000/- రూపాయల ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల శాఖ అధ్యక్షులు సుర్వి రాజుగౌడ్,జిల్లా ఉపాధ్యక్షులు బచ్చనబోయిన దేవేందర్ యాదవ్,జిల్లా నాయకులు జక్కర్తి బిక్షం,మండల ఉపాధ్యక్షులు సంపతి సుధాకర్ రెడ్డి,మండల కార్యదర్శి జర్పుల వినోద్ కుమార్, మర్రిబావితండ గ్రామ నాయకులు మెగావత్ రత్తు నాయక్,మెగావత్ వినోద్ నాయక్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారుబి

## గురు పౌర్ణమి వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగ స్వామి





**సంస్థాన్ నారాయణపురం,జూలై 10( ప్రభాత సూర్య )** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని గుడి గుట్ట సాయిబాబా దేవాలయం లో శ్రీశ్రీశ్రీ శంకర నంద స్వామి ఆధ్వర్యంలో గురు పౌర్ణమి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి హాజరై సాయిబాబా దేవాలయంలో ప్రత్యేక పూజ నిర్వహించారు. అనంతరం దేవాలయ నిర్మాణ దాతలు భాగ్యం రమాదేవి- జంగయ్య దంపతులు ఉప్పల లింగస్వామిని సన్మానించారు.

ఈ కార్యక్రమంలో వీరమల్ల ఓంకార్, సూర రాజయ్య, వందనపు రమేష్, దాచేపల్లి ఉమాశంకర్, ఇరుకుల్లా సురక్షితం, దూసరి వెంకటేష్ గౌడ్, క్రైమ్ మిర్రర్ రిపోర్టర్ ఉప్పల వెంకటేష్, గునిగంటి రాజు, ఉప్పల నాగరాజు, విడం సాయి కిషోర్ నేత దేవాలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పేద కుటుంబానికి మాతృదేవోభవ ఆశ్రమం హార్థిక సహాయం



**సంస్థాన్ నారాయణపురం, జూలై 10( ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన నీరు పేద కుటుంబం బోధకాలతో బాధపడుతున్న వికలాంగురాలు కిష్టం పార్వతమ్మ అనారోగ్యంతో మరణించడం జరిగింది. వారి కుటుంబాన్ని పరామర్శించి మాతృదేవోభవ అనాధాశ్రమ వ్యవస్థాపకులు గట్టు గిరి పదివేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని కుటుంబానికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప్పారమోని యాదయ్య,చింతల సత్యనారాయణ, గుజ్జుల మునయ్య,కిష్టం శ్రీరాములు,భూపని బలరాం తదితరులు పాల్గొన్నారు

# ఉద్యోగులకు పిఆర్సిని ప్రకటించాలి

ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాలి

010 పద్దు కింద ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయులకు వేతనాలు చెల్లించాలి..

కేజీబీవీ ఉపాధ్యాయుల సర్వీస్ రెగ్యులర్ చేయాలి


హెల్త్ కార్డులు జారీ చేయాలి...

టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ముక్కెర్ల యాదయ్య



**చౌటుప్పల్.జూలై 10. ప్రభాత సూర్య :** తెలంగాణలోని ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయులకు పిఆర్సిని ప్రకటించాలని టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ముక్కెర్ల యాదయ్య అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ పెడరేషన్ చౌటుప్పల్ మండల కమిటీ ఆధ్వర్యంలో వివిధ పాఠశాలల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమమును గురువారం చేపట్టారు. అనంతరం మండల కమిటీ సమావేశంలో టిఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ముక్కెర్ల యాదయ్య పాల్గొని మాట్లాడుతూ... ప్రభుత్వ ఉద్యోగులకు పిఆర్సి గడువు ముగుసి రెండు సంవత్సరాలు అయిందని, ఉద్యోగులకు పిఆర్సి ని ప్రకటించడంలో ఇప్పటికే ఆలస్యమైందని వెంటనే 53/ పిట్మెంట్ తో పిఆర్సి ప్రకటించాలని, పెండింగ్ డి.ఎ లను చెల్లించాలని వారన్నారు.ప్రభుత్వ పాఠశాల పర్యవేక్షణ కోసం ప్రత్యేక యంత్రం గాని నియమించాలని, పిఎస్ హెచ్ఎం ల పోస్టుల పదోన్నతులు కల్పించాలన్నారు. విద్యాశాఖలో గల ఖాళీలను భర్తీ చేయటంతోపాటు,డిప్యూటి ఈవో, డైట్ లెక్చరర్స్,జెఎల్స్ లకు పదోన్నతులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.010 పద్దు కింద మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు వేతనాలు చెల్లించాలని, కెజిబివి ఉపాధ్యాయులకు సర్వీస్ రెగ్యులర్ చేయాలని, అప్పటివరకు మినిమం టైమ్ స్కేల్ అమలు చేయాలని తెలిపారు. అలాగే ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులు జారీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కొసను మమత,మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కే శ్రీనివాస్,ఎస్. పరమేష్, జి.జగన్,జి వెంకటేష్, సి హెచ్ శ్రీరాములు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు కంప్యూటర్లపై అవగాహన



**మద్దూర్ జూలై 10 ప్రభాత వార్త** నారాయణపేట జిల్లా మద్దూరు పట్టణ కేంద్రంలో గురువారం రోజు స్థానిక జి యు పి ఎస్ స్కూలుకు కోస్గి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ ముద్ది భీములు కంప్యూటర్ పరికరాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద కుటుంబ విద్యార్థి విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా కంప్యూటర్ పై అవగాహన కల్పించడం కోసం ఈ పరికరాలు ఇవ్వడం జరిగిందని ఈ సందర్భంగా ఆయన ఉన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శారదా, సిఆర్పి కృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు, నరసింహారెడ్డి, సంతోష్, పాఠశాల చైర్మన్ వాసవి తదితరులు పాల్గొన్నారు.

## దశదిన కార్యక్రమంలో పాల్గొన్న మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి



**సంస్థాన్ నారాయణపురం, జూలై 10( ప్రభాత సూర్య ):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి ఏలే పురేందర్ తల్లి స్వర్గీయ ఏలే అంతమ్మ దశదిన కార్యక్రమం హాజరై వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి ఈ కార్యక్రమంలో యాదాద్రి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ, క్రైమ్ మిర్రర్ రిపోర్టర్ ఉప్పల వెంకటేష్, గునిగంటి రాజు, యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఉప్పల నాగరాజు తదితరులు పాల్గొన్నారు

# రోడ్డు డివైడర్ నిర్మించారు వేగ నిరోధక సూచికలు మరిచారు

నిత్యం రోడ్డు దాటి సమయాల్లో ప్రమాదాలు చవిచూస్తున్న కార్మికులు

జీబ్రా క్రాసింగ్ లేవు... వేగనిరోధక సూచిక బోర్డులు లేవు.







**గండిపేట్ : సూర్య ప్రతినిధి** దుర్గా నగర్ నుంచి ఆరంఘర్ వరకు ఇన్నర్ రింగ్ రోడ్డులో గల సెంట్రల్ డివైడర్ అభివృద్ధి పనులు గత కొంతకాలంగా కొనసాగుతున్నాయి. దాదాపు ఈ పనులు పూర్తి అయ్యాయి. అక్కడ రోడ్డు దాటేందుకు మార్కండేయ నగర్ ఎల్లమ్మ దేవాలయం ఎదురుగా డివైడర్ మధ్యలో నడకదారి వదిలారు. ప్రతినిత్యం 5000 నుంచి 10000 మంది కార్మికులు, పాదచారులు రోడ్డు దాటి తమ తమ విధులకు వెళ్లి తిరిగి సాయంత్రం ఇంటికి చేరేందుకు ప్రయత్నిస్తారు. దుర్గా నగర్ నుంచి వేగంగా దూసుకొచ్చే వాహనాలు, ఆరంఘర్ వైపు నుంచి అంతే వేగంతో వచ్చే వాహనాలు పాదచారులను గ్రహించే వీలుగా కనీస సూచిక బోర్డులు, వేగనిరోధక సూచికలు, జీబ్రా క్రాసింగ్ లేకపోవడం తో ప్రతిరోజు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని పలువురు మహిళా కార్మికులు వ్యక్తం చేశారు. ఇప్పటికే పదుల సంఖ్యలో ఇక్కడ రోడ్డు ప్రమాదాలకు గురై వికలాంగుల గా మారిన వారితోపాటు, ప్రాణాలు కోల్పోయిన కార్మికుల సంఖ్య కూడా అధికంగానే ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎల్లమ్మ దేవాలయానికి వచ్చే భక్తుల వాహనాల ఫోటోలు తీసి చలానాలు వేసే ట్రాఫిక్ పోలీసులకు ఇక్కడ కనీసం జిబ్రా క్రాసింగ్ ఏర్పాటు చేయాలన్న ఆలోచన మాత్రం రాకపోవడం పట్ల వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇన్నర్ రింగ్ రోడ్డులో స్పీడ్ బ్రేకర్లు నిర్మించే అవకాశం లేకపోతే కనీసం వాహన వేగాన్ని నిరోధించే వీలుగా స్పీడ్ లిమిట్ లైన్స్ వేయాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు. ఉదయం 7 గంటల నుంచి 10 గంటల వరకు, సాయంత్రం నాలుగు గంటల నుంచి 8 గంటల వరకు ఇన్నర్ రింగ్ రోడ్డు లోని ఎల్లమ్మ దేవాలయం వద్ద ప్రమాదాలు ఎదురు కాకుండా పోలీస్ సిబ్బందిని నియమించాలని మార్కండేయ నగర్ ప్రజలు, కార్మికులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఆరాంఘర్ నుంచి దుర్గా నగర్ వైపు వెళ్లే ఇన్నర్ రింగ్ రోడ్డు లో గల మార్కండేయ నగర్ శ్రీ ఎల్లమ్మ దేవాలయం ఎదురుగా కాలినడకన రోడ్డు దాటుతున్న మహిళా కార్మికురాలని ఢీ కొట్టిన వాహనం. తీవ్ర గాయాలతో అక్కడే పడిపోయిన మహిళ. స్థానికులు స్పందించి వెంటనే 108 కి సమాచారం ఇచ్చారు. 108 వచ్చే వరకు అక్కడే వేచి ఉన్న స్థానికులు బాధితురాలని 108 సిబ్బంది సహాయంతో ఆసుపత్రికి తరలించారు. రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన మహిళ పూనంగా స్థానికులు తెలిపారు. బాధితురాలి మోచేతి కింది భాగము, కాలి పి క్క భాగంలో సుమారు 2 ఇంచుల మేర చర్మం ఎగిరి పడి పోయింది. కాటేదాన్ పారిశ్రామిక వాడలోని ఓ కంపెనీలో పని ముగించుకొని ఇంటికి వెళుతుండగా ఘటన. బాధితురాలు బాబుల్ రెడ్డి నగర్ నివాసిగా తెలిసింది......

## శాస్త్రిపురం సెక్షన్‌లో ఎస్ఈ రామ్ మోహన్ తనిఖీ

### వినియోగదారుల ఫిర్యాదులపై స్పందన - సిబ్బందికి మార్గదర్శకాలు



**గండిపేట్ : సూర్య ప్రతినిధి** రాజేంద్రనగర్ విద్యుత్ సరఫరాపై ఎస్.ఈ (ఓపీ) తనిఖీ రాజేంద్రనగర్ రామ్ మోహన్ శాస్త్రిపురం సెక్షన్ పరిధిలోని కింగ్స్ కాలనీ మరియు శాస్త్రిపురం ప్రాంతాలను గురువారం మధ్యాహ్నం ఎస్.ఈ (ఓపీ) పరిశీలించారు. ఈ తనిఖీలో భాగంగా ఆయన స్థానిక విద్యుత్ సిబ్బంది మరియు వినియోగదారులతో నేరుగా మాట్లాడారు. వినియోగదారుల నుండి వస్తున్న ఫిర్యాదులు, విద్యుత్ సరఫరా స్థితి, లోడ్ సమస్యలు వంటి అంశాలపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా, స్థానిక అధికారులకు తగిన సూచనలు చేస్తూ, వినియోగదారుల సమస్యలను త్వరగా పరిష్కరించాలని, సరఫరాలో ఎటువంటి అంతరాయం లేకుండా నిరంతర సేవలు అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ డీఈ (ఓపీ) పి. రత్నాకర్ రావు, గగన్ పహాడ్ ఏడీఈ ఈశ్వర్ ప్రసాద్, శాస్త్రిపురం ఏఈ సుధాకర్ రాజు, మరియు ఇతర ఏఈలు, శాస్త్ర పురం సబ్ స్టేషన్ లైన్ ఇన్స్పెక్టర్ బుచ్చయ్య, లైన్మెన్ మణిరం నాయక్, మొయ్యినుది,అసిస్టెంట్ లైన్మెన్, శ్రీకాంత్ ఆయజ్, రహమతుళ్ళ,యామిన్, జూనియర్ అసిస్టెంట్ లైన్మెన్, వినోద్ , పాల్గొన్నారు. శాస్త్రిపురం సబ్ స్టేషన్ ప్రాంత ప్రజలకు మెరుగైన విద్యుత్ సేవలు అందించేందుకు విద్యుత్ శాఖ కృషి చేస్తుందని అధికారులు హామీ ఇచ్చారు.

# వాహనాల చట్టాన్ని పకడ్బందీగా అమలు చేస్తాం




రాజేంద్రనగర్ ట్రాఫిక్ ఏసీపీ ఏ.బాలాజీ

**గండిపేట్, : సూర్య ప్రతినిధి** రాజేంద్రనగర్ ట్రాఫిక్ పోలీసుస్టేషన్ పరిధిలో తిరిగే ఆటో డ్రైవర్లు తప్పనిసరిగా మై ఆటో ఈస్ సేఫ్ యాప్ ను నమోదు చేసుకోవాలని రాజేంద్రనగర్ ట్రాఫిక్ ఏసీపీ ఏ.బాలాజీ అన్నారు. వాహనాల చట్టం రూల్ 269, 270 ప్రకారం నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ విషయంపై నిర్వహించి డ్రైవ్ లో ఆయన ట్రాఫిక్ సిబ్బందితో కలిసి ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏసీపీ ఏ.బాలాజీ మాట్లాడుతూ.. రాజేంద్రనగర్ ట్రాఫిక్ పోలీసుస్టేషన్ పరిధిలో తిరుగుతున్న ఆటో డ్రైవర్లు తమ ఆటో ఆర్‌సీ, లైసెన్స్, ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలు తీసుకొని రాజేంద్రనగర్ ట్రాఫిక్ పోలీసు స్టేషన్ కు వచ్చి యాప్ లో మోటారు వాహనాల చట్టం రూల్ 269, 270 ప్రకారము నమోదు చేసుకోవాలని సూచించారు. నమోదు చేసుకున్న ఆటోలో ప్రయాణించే మహిళలు, వృద్ధులు, చిన్నారులకు పూర్తి భద్రత ఉంటుందన్నారు. నమోదు చేసుకున్న ఆటో ఎవరైనా చోరీ చేసినా, చోరీ చేసిన ఆటో ఎక్కడ ఉన్నది, ఆటోపై అతికించిన స్టికర్ ద్వారా పోలీస్ వారు గుర్తించి ఆటో ఓనర్ కు అప్పగిస్తారన్నారు. అలా నమోదు చేసుకున్న వారికి 3 స్టిక్కర్లను ఇచ్చి,వాటిలో ఒక దానిని ఆటో ముందు భాగంలో, 2వ స్టిక్కర్ ను ఆటో వెనకభాగంలో(సీసీ కెమెరా క్యాప్చర్ అయ్యేవిధంగా), 3వ స్టిక్కర్ డ్రైవరు సీటు వెనక (ఆటోలో ప్రయాణించే ప్రయాణికులకు కనిపించే విధంగా) అతికించుకోవాలని వెల్లడించారు. ఆటో డ్రైవరు సీటు వెనుక భాగంలో అతికించిన స్టిక్కర్ లోని స్కానర్ ను ప్రయాణికులు తమ స్మార్ట్ ఫోన్ లలో స్కాన్ చేయడం వల్ల ఆటో పూర్తి వివరాలు తెలుస్తాయన్నారు.ఆ ఆటోలో తాము ప్రయాణిస్తున్న సమయంలో డ్రైవరుపై అనుమానము వచ్చిన వారు పోలీసు వారికి ఫిర్యాదు చేయవచ్చని వివరించారు. కావున రాజేంద్రనగర్ ట్రాఫిక్ పోలీసు స్టేషన్ పరిధిలో తిరిగే ఆటో డ్రైవర్లు ఖచ్చితంగా తమ ఆటోలను యాప్ లో నమోదు చేసుకోవాలన్నారు. లేనిచో ఆ ఆటోలు ఏరియాలో తిరిగే అవకాశం లేదని,ప్రయాణికులు వారి భద్రత దృష్ట్యా ఎవరూ స్టిక్కర్లు లేని ఆటోలలో ప్రయాణించకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సీహెచ్.రాజు, చేవెళ్ళ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఎస్.వెంకటేష్, సిబ్బంది పాల్గొన్నారు.

# కదులుతున్న డ్రగ్స్ డొంక



**హైదరాబాద్ :** హైదరాబాద్ కొంపల్లిలోని మల్నాడు రెస్టారెంట్ డ్రగ్స్ కేసులో ఈగల్ టీం దూకుడుగా దర్యాప్తు చేస్తోంది. అతి పెద్ద డ్రగ్ రాకెట్ నడుస్తున్నట్లుగా గుర్తించారు ఈ కేసులో కొంపల్లిలోని మల్నాడు రెస్టారెంట్ యజమాని సూర్య అన్నమనేని కీలక సూత్రధారిగా ఉన్నట్లు గుర్తించారు. సైబరాబాద్ నార్కోటిక్స్ పోలీసులు , ఈగల్ టీం సూర్య అన్నమనేనిను కొంపల్లిలోని మల్నాడు రెస్టారెంట్ సమీపంలో పట్టుకున్నారు. అతనిదే ఆ హోటల్. అతని కారులో జరిపినప్పుడు 10 గ్రాముల కొకైన్, 3.2 గ్రాముల రాఉ కుష్ (గంజాయి రకం), 1.6 గ్రాముల ఎక్స్‌టసీ గుళికలు స్వాధీనం చేసుకున్నారు.కొకైన్ మహిళల చెప్పుల హీల్‌లో దాచి, గులాబీ రంగు పెట్టెలో ప్యాక్ చేసి, న్యూ ఢిల్లీ నుండి "ఫాతిమా" అనే ఫేక్ పేరుతో శ్రీ మారుతి కొరియర్ ద్వారా పంపినట్లు గుర్తించారు. విచారణలో సూర్య, 2021 నుండి 2025 వరకు డ్రగ్స్ వినియోగం నుండి పూర్తిస్థాయి సరఫరాకు మారినట్లు వెల్లడించాడు. హైదరాబాద్‌లోని ప్రముఖ పబ్‌లు ప్రిజం, ఫామ్ పబ్, బర్డ్ బాక్స్, బ్లాక్ 22, క్వేక్ అరేనా, ఎక్సోరా, బ్రాడ్‌వే వంటి చోట్ల డ్రగ్స్ వినియోగించినట్లు ఒప్పుకున్నాడు. సూర్య తన బంధువు ఫామ్‌హౌస్‌లో డ్రగ్ పార్టీలు నిర్వహించినట్లు, హర్ష, నవదీప్ రెడ్డి వంటి వ్యక్తులతో కలిసి డ్రగ్స్ వినియోగించినట్లు పోలీసులకు వాంగ్మూలం ఇచ్చాడు. ఢిల్లీ, బెంగళూరు, గోవాలలో నైజీరియన్ డ్రగ్ ట్రాఫికర్లు నిక్, జెర్రీ, డెజ్‌మండ్, స్టాన్లీ, ప్రిన్స్ నుండి డ్రగ్స్ కొనుగోలు చేసినట్లుగా అంగీకరించాడు. ఈగల్ టీం 9 పబ్‌లపై ఔఆఖూ యాక్ట్ కింద కేసులు నమోదు చేసింది. ఈ పబ్‌లలో డ్రగ్ పార్టీల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు గుర్తించారు.

వచ్చే వారం విచారణకు హాజరు కావాలని పబ్ యజమానులకు నోటీసులు జారీ చేశారు. వాక్ కోరా పబ్ యజమాని రాజా శేఖర్, కోరా పబ్ యజమాని పృథ్వీ వీరమాచినేని, బ్రాడ్‌వే పబ్ యజమాని రోహిత్ మాదిశెట్టిపై కేసులు నమోదయ్యాయి. ఈ ముగ్గురు సూర్యతో కలిసి డ్రగ్ పార్టీలు నిర్వహించినట్లు గుర్తించారు. సూర్య తన రెస్టారెంట్ , కారును డ్రగ్స్ నిల్వ సరఫరా కేంద్రంగా ఉపయోగించాడు. అతను నిక్ అనే నైజీరియన్ సరఫరాదారుడికి డిజిటల్ చెల్లింపుల ద్వారా రూ. 1.39 లక్షలు , రూ. 41,000 యఓ ద్వారా ట్రాన్స్‌ఫర్ చేసినట్లు గుర్తించారు. డ్రగ్స్ హైదరాబాద్‌లోని టెకీలు, వైద్యులు, పబ్ డైరెక్టర్లు, వ్యాపారవేత్తలకు సరఫరా చేశారు. - మొత్తం 15 మంది వ్యాపారవేత్తలపై కేసులు నమోదయ్యాయి, వీరిలో యశ్వంత్, జస్వంత్, నవదీప్, పవన్, రాహుల్, విక్రమ్ రెడ్డి, తనుజ్, రోహిత్ మాదిశెట్టి వంటి వారు ఉన్నారు. ప్రిజం, ఫామ్ పబ్, బర్డ్ బాక్స్, బ్లాక్ 22, వాక్ కోరా, బ్రాడ్‌వే వంటి పబ్‌లలో డ్రగ్ వినియోగం కోసం ప్రత్యేక గదులు అందించినట్లు సూర్య పోలీసులకు చెప్పాడు. సూర్య మరియు ఇతర అరెస్టయిన వ్యక్తులపై ఔఆఖూ యాక్ట్ కింద కేసులు నమోదయ్యాయి .

# వివాహేతర సంబంధం..
# తండ్రిన చంపేసిన కూతురు, సహకరించిన తల్లి



**హైదరాబాద్ :** వివాహేతర సంబంధాలకు అడ్డుగా ఉన్నాడని భర్తను చంపేసే భార్యలను ఇప్పటి వరకు చూశాం. కానీ ఇది తండ్రిని హత్య చేసిన కుమార్తె కథ. తండ్రిని చంపేసి హ్యాపీగా ప్రియుడితో కలిసి రెండో ఆట సినిమాకు వెళ్లిందా కుమార్తె. వచ్చిన తర్వాత డెడ్‌బాడీని మాయం చేసింది. ముందు విచారణలో ఆమె చెప్పిన స్టోరీకి తర్వాత విచారణలో వెలుగు చూసిన దారుణం గురించిన తెలిసిన పోలీసులే షాక్ తిన్నారు. హైదరాబాద్ శివారులోని ఘట్‌కేసర్ మండలం ఎదులాబాద్ చెరువులో మూడు రోజుల క్రితం ఓ డెడ్‌బాడీ కనిపించింది. దీన్ని గమనించిన స్థానికులు విషయాన్ని పోలీసులకు చేరవేశారు. రంగ ప్రవేశం చేసిన పోలీసులు డెడ్‌బాడీని బయటకు తీసి పోస్టుమార్టానికి పంపించారు. బాడీపై ఉన్న గాయాలతోపాటు పోస్టుమార్టం రిపోర్టు ఆధారంగా అది హత్యగా తేల్చారు. చనిపోయింది కవాడిగూడకు చెందిన వడ్లూరి లింగం అని గుర్తించారు. వెంటనే కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. ప్రాథమికంగా ఏం జరిగిందని వారిని ప్రశ్నించారు. పోలీసుల విచారణలో లింగం కుమార్తె మనిషా, ఆయన భార్య శారద చాలా పెద్ద స్టోరీయే చెప్పారు. 6న ఇంటి నుంచి వెళ్లిపోయినట్టు వివరించారు. నిత్యం తాగుతూ వేధిస్తున్నాడని ప్రతి ఒక్కరితో గొడవలు పడుతున్నట్టు కూడా తెలిపారు. లింగం కుటుంబ సభ్యుల తడబాటు, వారి ప్రవర్తనపై పోలీసులకు అనుమానం వచ్చింది. ఆ దిశగానే కేసులు దర్యాప్తు చేపట్టారు. చెరువు సమీపంలోని సీసీ కెమెరాలు పరిశీలించడంతో అసలు గుట్టుంతా వెలుగులోకి వచ్చింది. స్పాట్‌లో కుమార్తె ఉన్నట్టు గుర్తించారు. ఆమెను అదుపులోకి తీసుకొని విచారిస్తే మొత్తం కుట్రను పూసగుచ్చినట్టు చెప్పేసింది. వివాహేతర బంధానికి అడ్డుతగులుతున్నాడనే ప్రియుడు, తల్లితో కలిసి తండ్రిని హత్య చేసినట్టు మనీషా చెప్పింది. పాతబస్తీలోని ఓ అపార్ట్‌మెంట్‌లో లింగం సెక్యూరిటీగార్డుగా పని చేస్తున్నాడు. భార్య శారద జీహెచ్ఎంసీలో స్వీపర్‌గా ఉన్నారు. ఈ దంపతులకు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఇందులో పెద్దకుమార్తె మనీషాకు వివాహం చేసి పంపించారు. కానీ ఆమె భర్త స్నేహితుడు మహ్మద్ జావీద్ అనే వ్యక్తితో వివాహేతర బంధం పెట్టుకుంది. మనీషా వివాహేతర సంబంధంపై చాలా కాలంగా గొడవలు జరుగుతున్నాయి. ఆమె ప్రవర్తనతో విసిగిపోయిన భర్త వదిలి వెళ్లిపోయాడు. భర్త వదిలేసి వెళ్లిపోవడంతో మనీషా ప్రియుడితో కలిసి మౌలాలీలో నివాసం ఉంటుంది. ఇలా బహిరంగంగా తిరగడంపై తండ్రి చాలా సార్లు అభ్యంతరం వ్యక్తం చేశారు. పద్ధతిగా ఉండాలంటూ చెప్పాడు. తండ్రి పదే పదే తన వివాహేతర సంబంధంపై మాట్లాడటం మనీషాకు నచ్చలేదు. ఇదే విషయాన్ని తల్లి శారద వద్ద చెప్పింది. అయితే తనకి కూడా వివాహేతర సంబంధాలు ఉన్నాయని లింగం అనుమానిస్తున్నట్టు తల్లి చెప్పింది. తమ దారికి అడ్డు వస్తున్న లింగంను హత్య చేస్తే అన్నింటికి పరిష్కారం దొరుకుతుందని అనుకున్నారు. మనీషా ప్లాన్‌కు తల్లి శారద కూడా ఓకే చెప్పింది. అంతే ప్రియుడితో కలిసి తండ్రిని హత్య చేసేందుకు స్కెచ్ వేసింది మనీషా. ఐదో తేదీన నిద్ర మాత్రలు తీసుకొచ్చి తల్లికి ఇచ్చింది మనీషా. వాటిని కల్లులో కలిపి భర్తకు ఇచ్చింది భార్య శారద. అంతే గాఢ నిద్రలోకి జారుకున్నాడు లింగం. నిద్రలో ఉన్న లంగంను మనీషా, జావీద్, శారద కలిసి హత్య చేశారు. ముఖంపై దిండు పెట్టి ఊపిరి ఆపేశారు. హత్య చేసిన తర్వాత ప్రియుడితో కలిసి సెకండ్‌షో సినిమాకు వెళ్లారు. అనంతరం క్యాబ్‌లో వచ్చి డెడ్‌బాడీని మాయం చేశారు. ఇంట్లో ఉన్న డెడ్‌బాడీని ఎక్కిస్తున్న టైంలో క్యాబ్ డ్రైవర్‌కు అనుమానం వచ్చింది. ఏం అయిందని అడిగితే ఫుల్‌గా తాగేసి మత్తులో ఉన్నాడని కవర్ చేశారు. ఆ డెడ్‌బాడీని తీసుకొని ఎదులాబాద్ వద్ద దిగిపోయారు. క్యాబ్ డ్రైవర్ వెళ్లి పోయిన తర్వాత డెడ్‌బాడీని ముగ్గురు కలిసి స్థానికంగా ఉన్న చెరువులో పడేశారు.చెరువులో డెడ్‌బాడి కుళ్లిపోయే స్థితికి చేరుకుంటుందని తర్వాత ఎవరూ గుర్తు పట్టలేరని అనుకున్నారు. కానీ రెండు రోజుల తర్వాతే డెడ్‌బాడీ పైకి తేలుతూ కనిపించింది. దీంతో అసలు గుట్టు రట్టు అయింది. ఈ కేసులో మనీషా, శారద, జావీద్‌ను అదుపులోకి తీసుకున్నారు పోలీసులు. రిమాండ్‌కు పంపించారు.

## సుశీలమ్మ ఫౌండేషన్ ద్వారా ఉచిత కంటి వైద్య శిబిరం



**మర్రిగూడ (ప్రభాత సూర్య)** మర్రిగూడ మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో ఈనెల 13వ తేదీన ఉదయం :8.. గంటలకు మునుగోడు శాసనసభ్యుడు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాతృమూర్తి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ద్వారా ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నారని కాంగ్రెస్ నాయకులు తెలియజేశారు కంటి చూపు సమస్య ఉన్నవారికి కంటి పరీక్షలు నిర్వహించుచున్నారని ఈ అవకాశాలు మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు

## శ్రీశ్రీశ్రీ శంకరనంద స్వామి ఆశ్రమంలో గురు పౌర్ణమి వేడుకలు



**సంస్థాన్ నారాయణపురం, జూలై 10( ప్రభాత సూర్య)** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో అన్నపూర్ణేశ్వరి ఆశ్రమం లో గురు పౌర్ణమి వేడుకలను గురువారం రోజున ఘనంగా నిర్వహించారు. ఆశ్రమ నిర్వాహకులు శ్రీ శ్రీ శంకరానంద స్వామి ఆధ్వర్యంలో ఆశ్రమంలో భక్తులు ప్రత్యేక పూజలు, అభిషేక హోమాలు నిర్వహించారు అన్నపూర్ణేశ్వరి ఆశ్రమాన్ని గ్రీన్ గ్రో విద్యార్థులు సందర్శించడం జరిగింది. విద్యార్థులకు శంకరానంద స్వామి ఆధ్యాత్మిక కథను వివరించారు.తెలుగు భాష గొప్పతనాన్ని చెప్పారు. దర్శనం అనంతరం అన్న ప్రసాద విచారణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## ఘనంగా అవోపా రాష్ట్ర అధ్యక్షుడు శంకర్ జన్మదిన వేడుకలు






**కూకట్ పల్లి, జూలై 10 (ప్రభాత సూర్య) :** ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (అవోపా) రాష్ట్ర అధ్యక్షుడు మలిపెద్ది శంకర్ జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. బాచుపల్లి లోని రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయంలో మేడ్చల్ జిల్లా కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో ఆయన పాల్గొన్నారు. అనంతరం ఆలయ అర్చకులు శంకరుని సత్కరించి ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా అవోపా కమిటీ సభ్యులు శంకర్ ను సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అదే విధంగా రాష్ట్ర మహిళా విభాగం కమిటీ ఆధ్వర్యంలో బాచుపల్లి లోని డిజైర్ సొసైటీ వారి అనాధ ఆశ్రమంలో సుమారు 100 మంది పిల్లలకు అల్పాహారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా హాజరైన శంకర్ కు పిల్లలు అనాధ ఆశ్రమ నిర్వాహకులు, అవోపా మహిళా కమిటీ సభ్యులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు . కార్యక్రమంలో అవోపా రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ కట్ట రవికుమార్ ,రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వందనపు శిల్ప , జోన్ సెక్రెటరీ రఘువంశి మేడ్చల్ జిల్లా కమిటీ అధ్యక్షుడు పెండ్యాల నాగరాజు, ప్రధాన కార్యదర్శి సురేష్, కోశాధికారి సతీష్ సభ్యులు పవన్, నవీన్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేఎంసీ ఏడవ డివిజన్ లో వన మహోత్సవాన్ని విజయవంతం చేస్తాం

### మాజీ కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్



**గండిపేట్, : సూర్యా ప్రతినిధి** బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఏడవ డివిజన్ లో వన మహోత్సవాన్ని విజయవంతం చేసేలాకృషి చేస్తామని మాజీ కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్ అన్నారు. గురువారం ఏడవ డివిజన్ పద్మ శ్రీ హిల్స్ కాలనీలో వన మహోత్సవం నిర్వహించారు. అందులో భాగంగా కాలనీ వారిచే నిర్వహించబడిన కార్యక్రమంలో మొక్కలు నాటారు.ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ మాట్లాడుతూ.. స్థానికంగా మొక్కల పెంపకానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఉమామహేశ్వర, అమరేధర్ రెడ్డి, సతీష్, రాజశేఖర్, సాయిబాబా, శివా రెడ్డి, సుమన్, హనుమంత్, రాజు యాదవ్, కాలనీ వాసులు పాల్గొన్నారు.



# విడాకుల వార్తలపై స్పందించిన నయనతార..

# ఒక్క ఫొటోతో రూమర్స్‌కి చెక్

'లేడీ సూపర్ స్టార్' నయనతార తన భర్త విఘ్నేశ్ శివన్‌తో విడాకులు తీసుకోబోతుందని గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో వార్తలు చక్కర్లు కొడుతున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ వార్తలకు చెక్ పెడుతూ తన భర్తతో అన్యోన్యంగా ఉన్న ఫొటోను షేర్ చేసింది. నయనతార ఇటీవల తన సోషల్ మీడియా స్టోరీస్‌లో ఒక పోస్ట్ షేర్ చేసింది. అందులో.. తెలివి తక్కువ వ్యక్తిని పెళ్లి చేసుకున్నప్పుడు, మ్యారేజ్ అనేది పెద్ద మిస్టేక్. నీ భర్త చేసే పనులకు నువ్వు బాధ్యత వహించాల్సిన అవసరం లేదు. ఎందుకంటే పురుషులు సాధారణంగా మెచ్యూర్ కాదు. నన్ను ఒంటరిగా వదిలేయండి. నేను ఆల్రెడీ చాలా మీవల్ల ఫేస్ చేశా అంటూ రాసుకోచ్చింది. అయితే ఈ పోస్టును నయన్ కొద్దిసేపటికే డిలీట్ చేసినప్పటికీ, అప్పటికే స్క్రీన్‌షాట్‌ల రూపంలో వైరల్ అయి, నయనతార-విఘ్నేష్ శివన్ మధ్య విభేదాలు తలెత్తాయని, విడాకులు తీసుకోబోతున్నారనే ప్రచారానికి దారితీసింది. ఈ వార్తలు వైరలయ్యిన వెంటనే, నయనతార తన భర్త విఘ్నేష్ శివన్, పిల్లలతో కలిసి పళని సుబ్రహ్మణ్యస్వామి ఆలయాన్ని సందర్శించి అందరి దృష్టిని ఆకర్షించింది. ఆలయంలో దంపతులిద్దరూ కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి, సాష్టాంగ నమస్కారాలు చేశారు. ఈ దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో, వారి మధ్య ఎలాంటి మనస్పర్థలు లేవని, విడాకుల వార్తలు అవాస్తవమని స్పష్టమైంది. అయితే తాజాగా తన విడాకుల వార్తలపై మరోసారి స్పందించింది నయనతార.. తాజాగా నయన్ తన సోషల్ మీడియాలో విఘ్నేష్ శివన్ నేలపై పడుకుని ఉండగా, ఆయనపై ఎక్కి కూర్చున్న ఒక ఫోటోను షేర్ చేస్తూ, "మా గురించి కొన్ని పనికిమాలిన వార్తలు చూస్తున్నప్పుడు మా రియాక్షన్ ఇలాగే ఉంటుంది" అంటూ క్యాప్షన్ ఇచ్చింది.

# ఐరెన్ లెగ్ అన్నారు.. రాత్రికి రాత్రే 9 ప్రాజెక్ట్స్ నుంచి తీసేశారు.. ఇప్పుడు ఇలా..



సాధారణంగా సినీరంగంలో నటీనటులుగా రాణించడం అంత సులభం కాదు. ముఖ్యంగా హీరోయిన్స్ అనేక అవమానాలు, సవాళ్లను ఎదుర్కొని.. ఇప్పుడు ఇండస్ట్రీలో రాణిస్తున్నారు. ప్రస్తుతం స్టార్ హోదాలో ఉన్న తారలు చాలా కాలంగా ఒక్క సరైన అవకాశం కోసం ఎదురుచూసినవాళ్లే. వచ్చిన ప్రతి ఆఫర్ ఉపయోగించుకుని సహజ నటనతో ప్రేక్షకులను హృదయాలను గెలుచుకున్నారు. అందం, అభినయంతో ఇండస్ట్రీలో తమదైన ముద్రవేసినవారే. ప్రస్తుతం సినీరంగంలో అగ్రకథానాయికగా దూసుకుపోతున్న ఓ హీరోయిన్ కెరీర్ తొలినాళ్లల్లో ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నానని.. తనను ఐరెన్ లెగ్ అనే ముద్ర వేశారని.. దీంతో రాత్రికి రాత్రే తనను 9 ప్రాజెక్ట్స్ నుంచి తీసేశారని చెప్పుకొచ్చింది. ప్రస్తుతం ఆమె పాన్ ఇండియా టాప్ హీరోయిన్?గా రాణిస్తుంది. ఇంతకీ ఆమె ఎవరో తెలుసా.. ? తనే హీరోయిన్ విద్యాబాలన్. తాజాగా ఓ యూట్యూబ్ ఛానల్?కు ఇచ్చిన ఇంటర్వ్యూలో విద్యా బాలన్ మాట్లాడుతూ.. "కెరీర్ మొదట్లో హీరో మోహన్ లాల్ జోడిగా చక్రం సినిమాలో నటించే ఛాన్స్ వచ్చింది.. షూటింగ్ స్టార్ట్ అయిన కొన్ని రోజులకే ఆ ప్రాజెక్ట్ ఆగిపోయింది. అందుకు నేను కారణం అంటూ ప్రచారం జరిగింది. దీంతో నాపై ఐరెన్ లెగ్ అనే ముద్ర వేసి నాపై విమర్శలు చేశారు. ఆ ఒక్క సినిమా ఆగిపోయిందని తెలిసి రాత్రికి రాత్రే నన్ను 9 ప్రాజెక్ట్స్ నుంచి తొలగించారు. అసలు ఆ సినిమా ఆగిపోవడానికి నేను కారణం కాదు. ఆ సినిమా డైరెక్టర్, మోహన్ లాల్ మధ్య అభిప్రాయ బేధాలు రావడంతో ఆ ప్రాజెక్ట్ ఆపేశారు. కానీ ఆ సినిమా నా కెరీర్ పై ఎంతో ప్రభావం చూపించింది" అంటూ చెప్పుకొచ్చింది.




## ఓటీటీలో 'మోతేవరి లవ్‌స్టోరీ'.. టైటిల్ కొత్తగా ఉందన్న ఆనంద్ దేవరకొండ

అనిల్ జీలా, వర్షిణి రెడ్డి జున్నుతుల ప్రధాన పాత్రల్లో నటించిన తాజా వెబ్ సిరీస్ 'మోతేవరి లవ్‌స్టోరీ'. ఈ సిరీస్‌ను శివ కృష్ణ బుర్రా రూపొందించారు. ఏడు ఎపిసోడ్స్‌గా తెరకెక్కిన ఈ విలేజ్ కామెడీ, లవ్ సిరీస్ ఆగస్ట్ 8 నుంచి ప్రముఖ ఓటీటీ జీ5లో స్ట్రీమింగ్ కానుంది. ఈ నేపథ్యంలో తాజాగా ఈ సిరీస్‌కు సంబంధించిన పోస్టర్‌ను మేకర్లు రిలీజ్ చేశారు. నటుడు ఆనంద్ దేవరకొండ ఈ కార్యక్రమానికి హాజరై పోస్టర్, టైటిల్‌ను అధికారికంగా ఆవిష్కరించారు. లంబాడిపల్లి అనే గ్రామంలోని ఇద్దరు సోదరులు, స్వర్గస్తులైన తండ్రి ఓ మహిళకు రాసిచ్చిన ఐదు ఎకరాల భూమి, రహస్యంగా ప్రేమించుకుంటున్న సత్తయ్య కుమార్తె అనిత (వర్షిణి రెడ్డి జున్నుతుల), అనుమవ్వ మనవడు పార్షి (అనిల్ జీలా) జంట, ఈ భూ వివాదం, కుటుంబ గర్వం, వారసత్వం మధ్య సాగే ఈ సిరీస్ ఆద్యంతం అందరినీ అలరించేలా ఉంటుంది. ఈ ప్రేమకు వచ్చిన అడ్డంకులు ఏంటి? అన్నది ఆసక్తికరంగా ఉంటుంది. ఇక ఈ టైటిల్, పోస్టర్ రిలీజ్ అనంతరం.. ఆనంద్ దేవరకొండ మాట్లాడుతూ .. 'నాకు చిన్న సినిమా, పెద్ద సినిమా.. చిన్న సిరీస్, పెద్ద సిరీస్ అని అనడం నాకు నచ్చదు. 'మోతెవరి లవ్ స్టోరీ' అనే టైటిల్, పోస్టర్ చాలా కొత్తగా ఉంది. నాకు ఇలా ఈవెంట్లకు రావడం కాస్త భయం. కానీ అనిల్ పిలిచిన వెంటనే రావాలని అనిపించింది. నేను యూఎస్‌లో ఉన్నప్పుడు ఎక్కువగా అక్కడి వారు మై విలేజ్ షో కంటెంట్‌ను చూసేవాళ్లు. నేను కూడా ఫాలో అయ్యేవాడ్ని. మధుర శ్రీధర్ గారు నా దొరసాని సినిమాను నిర్మించి నాకు గొప్ప అవకాశం ఇచ్చారు. ఆ మూవీకి మై విలేజ్ షో కంటెంట్ చూసే డైలాగ్స్, యాసను నేర్చుకున్నాను. నా జర్నీలో మై విలేజ్ షో టీం పాత్ర చాలా ఉంది. ఈ సిరీస్ కోసం పని చేసిన ప్రతీ ఒక్కరికీ పెద్ద సక్సెస్ రావాలి. ఈ సిరీస్‌కు సీక్వెల్స్ వస్తూనే ఉండాలి. సక్సెస్ అవుతూనే ఉండాలి' అని అన్నారు. అనిల్ జీలా మాట్లాడుతూ ..'మా 'మై విలేజ్ షో' టీం నుంచి మొదటి సారిగా ఇలా సిరీస్ చేశాం. మధుర శ్రీధర్ గారు మొదటి సిట్టింగ్‌కే కథను ఓకే చేశారు. జీ5 టీం వల్లే ఈ సిరీస్ ఇంత బాగా వచ్చింది. మేం ఇప్పటి వరకు ఎన్నో సార్లు చూశాం. ఆద్యంతం నవ్వుకుంటూనే ఉన్నాం. నన్ను విజయ్ దేవరకొండ అన్ననే సినిమాల్లోకి తీసుకు వచ్చారు. ఇప్పుడు నా కోసం వచ్చిన ఆనంద్ అన్నకి థాంక్స్. మా సిరీస్ ఆగస్ట్ 8న రాబోతోంది. అందరూ చూడండి' అని అన్నారు.




# 'కేడీ ది డెవిల్' భారీ యాక్షన్ సినిమా (టీజర్)

కన్నడ చిత్ర పరిశ్రమ నుంచి మరో పాన్ ఇండియా చిత్రం 'కేడీ ది డెవిల్' రాబోతుంది. తాజాగా టీజర్ విడుదల చేశారు. ఒకప్పుడు కర్ణాటక రాష్ట్రానికే పరిమితం అయిన కన్నడ త్ర పరిశ్రమ ఇప్పుడు పాన్ ఇండియా స్థాయిలో దుమ్మురేపుతోంది. కేజీఎఫ్, కేజీఎఫ్%-%2, విక్రాంత్ రోణా, చార్లీ 777, కాంతార తదితర చిత్రాలు ఇతర పరిశ్రమలను కన్నడం వైపు తిరిగి చూసేలా చేశాయి. ధృవ సర్జా కథానాయకుడిగా నటిస్తున్న ఈ చిత్రానికి ప్రేమ్ దర్శకత్వం వహిస్తున్నారు. ఇందులో బాలీవుడ్ నటుడు సంజయ్‌దత్ కీలక పాత్ర పోషించారు. ఆపై శిల్పాశెట్టితోపాటు రవిచంద్రన్ నటిస్తున్నారు. కాగా ఈ చిత్రం తమిళనాడు విడుదల హక్కులను ఉదయనిధి స్టాలిన్‌కు చెందిన రెడ్‌జెయింట్ మూవీస్ సంస్థ భారీ ధరకు కొనుగోలు చేసింది. కన్నడం, తెలుగు, తమిళం, మలయాళం హిందీ భాషల్లో భారీ ఎత్తున ఈ చిత్రం డిసెంబర్‌లో విడుదల కానుంది. %ఖఎచీ% ప్రొడక్షన్స్ బ్యానర్‌పై వెంకట్ నారాయణ కోనంకి, నిషా వెంకట్ కోనంకి నిర్మించారు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.